
శతకాలు

# ఆంధ్ర నాయక శతకం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని తెలుగు భక్తి వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ ఫౌండేషన్ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) తెలుగు భక్తి వారి వెబ్ సైట్: www.telugubhakti.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో తెలుగు భక్తి వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

## http://www.telugubhakti.com/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీ ఆంధ్ర నాయక శతకము(తాత్పర్య సహితము)

కాసుల పురుషోత్తమ కవి

# శ్రీ ఆంధ్ర నాయక శతకము

కాసుల పురుషోత్తమకవి వ్యాజ స్తుతిలో ఈ శతకము వ్రాసారు.

(తాత్పర్య సహితము)

1. శ్రీమదనంత లక్ష్మీ యుతోరః స్థల, చతురాననాండ పూరిత పిచండ,
దర చక్ర ఖడ్గ, గదా శరాసనహస్త, నిఖిల వేదాంత వర్ణిత చరిత్ర,
సకల పావన నదీ జనక పాదాంభోజ, రమణీయ ఖగకులోత్తమ తురంగ,
మణిసౌధవ త్ఫణామండ తోరగతల్ప, వలకల్పకోద్యాన వన విహార,
భాను సితభాను నేత్ర, సౌభాగ్యగాత్ర, యోగిహృద్ధేయ, భువనైక భాగధేయ,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

శ్రీకాకుళ ఆంధ్రదేవా! నీవు దుష్ట శిక్షకుడవు. శిష్ట రక్షకుడవు. లక్ష్మి ని వురమందు దాచుకున్న వాడవు. ఉదరములో సర్వజగతి వున్న వాడవు. శంఖు, చక్ర, గదా, ధను: పాణివై, చతుర్భుజివై వెలుగు వాడవు. గంగను పాదమందు గలిగిన వాడవు. గరుడుడు నీ వాహనము. శేషుడు నీ పాన్పు నీవన విహారము.

2. వైజయంతీదామ, వర్ణిత సుత్రామ, శోభననామ, లోకాభిరామ,
కువలమశ్యామ, వికుంఠపట్టణధామ, శ్రుతిహితనామ, దైవతలలామ,
కృతదైత్య సంగ్రామ, గీతార్థ పరిణామ, యదుకులాంబుధిసోమ, అఘవిరామ,
సంగర జిత భౌమ, రంగద్గుణస్తోమ, త్రిభువన క్షేమ, వర్ధిష్ణుకామ,
దాసులము గామ? నీ పేరు దలచుకోమ?
కొసరితిమి ప్రేమ, కోరిన కోర్కు లీను?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

శ్రీకాకుళ ఆంధ్రదేవా! నీవు మా కోర్కెల నీడేర్చు కల్పవృక్షమయి, లోకరక్షకుడయినావు. కంఠమందు వైజయంతి మాలను ధరించి, దేవేంద్రుని స్తుతింపబడిన వాడవై, నీలమేఘచ్ఛాయం కల వాడవై, వైకుంఠవాసుడవైన నిన్ను నిరతము పూజిస్తాను. నీనామము సర్వశుభాలనిస్తుంది. భగవద్గీతలోని ప్రతి పదము నిన్నే సూచిస్తుంది. యమవంశ చంద్రుడవు. నీనామము పాపాల హరి

యించు దివ్యనామము. నా కోర్కెలీడేర్చుము తండ్రీ.

3. మానుష్యహర్యక్ష, మార్తాండ సోమాక్ష, త్రిభువనాధ్యక్ష, కౌంతేయపక్ష,
మదనకోటి విలాస, మంజుల దరహాస, శ్రీహృన్నివాస, కౌశేయ వాస,
శార్‌ఙ్గకోదండ పిచండ భృతాజాండ, వినతవేదండ, రవిప్రచండ,
దీన శరణ్య, విద్విట్‌భేద నైపుణ్య, భక్తానుగణ్య, దిక్త్రభువరేణ్య,
సిద్ధసంకల్ప, అవికల్ప, శేషతల్ప,
నిష్కలంక, నిరాతంక, నిరుపమాంక,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఇలలో సాటిలేని నీనామ జపము వలననే పాండవులు, గజేంద్రుడు రక్షింపబడ్డారు. నృసింహుడవై ప్రహ్లాదుని కాపాడావు. ముల్లోకాధిపతివి. అనితర లావణ్యము నీ సొత్తు. దిక్కులేని వారికి నీవే దిక్కు. ఆపద్బాంధవుడవు. అనాథరక్షకుడవు. శత్రు నిర్మూలకుడవు. కోరిన కోర్కె లీడేర్చు చింతా మణివి.

4. గోవింద, ముచికుంద సేవిత పాదారవింద, నిత్యానంద, విశ్వతుండ,
శ్రీమంత, విజయలక్ష్మీకాంత, నిర్మల స్వాంత, భక్తోద్యాన వనవసంత,
అఘనాశ, కోటిసూర్యప్రకాశ, వరేశ, విజితాశ, సన్మనోంబుజ నివేశ,
సద్గుణ గేహ, వాసననీల సమదేహ, బంధురోత్సాహ, సువర్ణవాహ,
పండితస్తోత్ర చారిత్ర, పద్మనేత్ర,
మధుర మంజులభాష, సమస్తపోష,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

.

గోపాలకా! ముచికుంద పూజితా, గోవిందా, జయలక్ష్మీ సమేతా, రాజాధిరాజా నీకివే నా వందన శతములు. ఇంద్రనీల మేనికాంతివాడా! గుణనిధీ, గరుడవాహనా, నీ వాక్కులు సుధా మధుర

ములు. నన్ను కరుణించి, కాపాడుము తండ్రీ.

5. శ్రీకాకుళము భక్తలోక చింతామణి శ్రీకాకుళము సుకృతాకరంబు
శ్రీకాకుళము ధరాలోక వైకుంఠబు శ్రీకాకుళము మర్త్యసేవితంబు
శ్రీకాకుళము వేదసిద్ధాంత మహిమంబు శ్రీకాకుళము హతక్యాకులంబు
శ్రీకాకుళము మహాక్షేత్రావతంసంబు శ్రీకాకుళము సర్వసిద్ధికరము
తెలియ శ్రీకాకుళంబు నీ దివ్యదేశ
మాంధ్రనాయక నీవె శ్రీహరివి నిజము,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

.

శ్రీకాకుళ క్షేత్రము భూలోక వైకుంఠమై వెలసి ఉన్నది. మానవులు పూజించునట్టిది గొప్ప పుణ్యక్షేత్రమై, వేదములకు నెలవై, భక్తజన చింతామణివై విలసిల్లినదీ పుణ్యక్షేత్రము.

6. ఇంద్రనీలచ్ఛాయ లీను నిమ్మేనిపైఁ గనకాంబరప్రభ గ్రందుకొనఁగఁ
బర్వసుధాంశు శోభానముజ్జ్వలవక్త్ర మున సూర్ధ్యాపుండ్రము ముద్దు గుల్క
నెగుభుజంబుల ధగద్ధగితాంగద ద్యుతుల్ మూర్ధరత్న కిరీటమునఁ జరింప
వర్ణితోర స్థలి వైజయంతిక, కౌస్తు భాంతర శ్రీదేవియంద మమర
రమ్ము దర్శన మిమ్ము ఘోరములఁ జిమ్ము
మభయ మిమ్ము భవత్తత్త్వ మానతిమ్ము,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నాకు నీ సాక్షాత్కార వైభవమును ప్రసాదింపుము. ఇంద్రనీల కాంతుల వంటి నీ మేనిచ్ఛాయపై, బంగారు వస్త్రములు (పట్టు పీతాంబరములు) ప్రకాశింపగా, పున్నమి జాబిలివంటి నీ ముఖకాంతిపై, నిలువు కస్తూరిబొట్టు పరిమళింపగా, రత్నకిరీట కాంతులుధగధగమనగా, లక్ష్మీదేవి, కౌస్తుభము చెలువొందు నీ వక్షస్థలము నిండారగా మాకు ప్రత్యక్షమయి మా పాపముల బోగొట్టుము.

7. కలిగినప్పడె కన్న తలిదండ్రుల లెన్న నేనిసువు మాటాడంగ నేర్చె జగతి
బయలిజంగబు లంబకు నిజోదరంబునందేబిడ్డ చూపించె నిద్ధరిత్రిఁ
దొడలపై ముద్దుగా నిడుకొన్న జననికే పసిపిల్ల కొండంతబరువు దోఁచెఁ
దల్లిచెంగటనుండి యిల్లిల్లుఁ జొచ్చి యే కుట్టుఁ డింతుల బల్కిఁ గూడ నేర్చె
నాబుడుత నీవెరా యబ్బ! యబ్బురంపు
కతలమారివి నీ వెఱుంగనివి గలవె?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ బాలలీలలు నెన్న నెవరి తరము. పుట్టినప్పుడే పలికినావు. (దేవకీ వసుదేవులతో) యశోదకు నీ నోటిలో విశ్వము చూపించినావు. తల్లి దగ్గరే వున్నట్లుండి గోపకాంత బలిమిని కూడి నావు. నీకు తెలియని విషయములు ఏవయినా వున్న వా స్వామీ.

8. వరమిచ్చినట్టి శంకరుని కెగ్గ దలంచు భస్మాసురుని పేరు బాపినావు
తన యిల్లు గాచు సుగ్రుని బోరుటకు బిల్చు బాణుచేతులు తెగ బరికినావు
తొలుమిస్కు లజుని మ్రుచ్చిలి గొన్న సోమకు జంపి విద్యలు ధాత కంపినావు
బలిమి దైత్యులు సుదాకలశము న్గొన వారి వంచించి సురలకు బంచినావు
నిఖిలదైవత కార్యముల్ నిర్వహించు
నీకు నిజకార్యము భరంబె నిర్వహింప,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఆంధ్రనాయకా! దేవతలపనులు చేయుటలో శ్రద్ధ కనపరచే నీవు నీ పనులయందు శ్రద్ధబూనవు. భస్మాసురుని యుద్ధమునకు పురికొల్పి బాహువుల తీట వదిల్చినావు. సోమకుని ద్రుంచి వేదముల తెచ్చి బ్రహ్మకిచ్చినావు. కండబలముతో అమృతము నపహరించిన రాక్షసుల మదమణిచి దేవతల కు అమృతమునిచ్చినావు. ఇన్ని పనులు పరులకు చేయు నీవు నీ పనులు ఎందుకు చేసి కొన లేకున్నావు.

9. అచట లే వని కదా యరచేత జఱచె గ్రు ద్ధత సభా స్తంభంబు దాన వేంద్రు

డచట లే వని కదా యస్త్రరాజం బేసె గురుసుతుం దుత్తరోదరమునందు
నచట లే వని కదా యతికోసి ననిచె పాం డవు లున్నవనికి గౌరవకులేంద్రు
దచట లే వని కదా యాత్మీయసభను ద్రౌ పదివల్వ లూడ్చె సర్వధ్వజుండు
లేక యచ్చోటులను గల్గలేదె ముందు
కలవు కేవల మిచ్చోట గల్గు టరుదె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు లేవన్న భ్రమతోనున్న రాక్షసరాజు స్తంభమును పగులగొట్టి తన చావు తానే తెచ్చు కొన్నాడు. అశ్వద్ధామ, దుర్యోధనుడు అలాగే భంగపాటు పొందారు. ఆయాచోట్ల నీవు ప్రత్యక్షమయి నీ మహిమలు చూపావు. నీవు కొలువైవున్న శ్రీకాకుళములో కూడా నీ మహిమలు చూపుట యుక్తము కదా!

10. అంచితాఖండదీపారాధనల చేత దీపించు నెప్పడు దేవళంబు
అగరు సాంబ్రాణి ధూపార్పణంబులచేత భవనంబదెప్పడు బరిమళించు
నతినృత్యగీత వాద్యస్వనంబులచేత నెప్పడు గోవెల యెసక మెసగు
నఖిలోపచార సమర్పణంబులచేత మెఱయు నెప్పడు దిరుమేను కళల
నిపు దొకించుక లోభిత్వ మెనసి నట్లు
దోచుచున్నాడ నిట్టియద్భుతము గలదె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీవు లోభత్వము నాశ్రయించినావేమి. ఎల్లప్పడూ దీపమాలికలతో, సాంబ్రాణి ధూప దీపములతో, నృత్యగీతవాద్య హోరుతో, సర్వ సేవలతో అలరారే నీ దేవాలయము, నీ విగ్రహము చిన్నబోయినదేమి స్వామీ! ఇదియు నీకొక లీలా?

11. భక్తిజేసిన శిలాప్రతిమ మాత్రమె కాని హరి యిందు గలుగునా యనెడువారు
స్వామి యిందుండిన సత్యంబు జూపక యుండునే యని పల్కుచుండువారు
బుద్దావతారంబు బూనినా డఖిలంబు గని కనక ట్లుండు ననెడువారు

దేవాతామహిమంబు దెలియునో యేమేని నడువ నున్నదొయని నుడువువారు
నీకు నిత్యోపచారముల్ లేక యున్న
లోకు లి ట్లాడుకొండ్రు పరా కి దేమి,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

దేవా! ఇలా పాడు బెట్టబడిన గుడి యందుండి నీ మహిమలు చూపి సర్వోపచారములు చేయిం చుకొనక నీ వునికే వివాదాస్పదముగ మారునట్లిందుకూరుకున్నావు. ఇది నీకెలా సాధ్యము?

12. ధర నూటయెనిమిది తిరుపతులందు శ్రీ కాకుళం బరయ బ్రఖ్యాతమేని
యాంధ్రనాయకుడ వం చఖిలదేశంబుల నిన్ను గీర్తించుటే నిజమయేని
వైఖానసోక్తికి వంచన రాకుండ నెరులు చూపించినమాట నిజమయేని
వైకుంఠుడవు స్వయంవ్యక్తిగా నర్చావ తార మొందినమాట తథ్యమేని
వివిధ పూజోత్సవములు నిర్విఘ్నములుగ
జేసికొనకున్న నీకు బ్రసిద్ధి గలదె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ప్రజలు నీ వునికిని నమ్మునట్లు, శ్రీకాకుళము పూర్వపు వైభోగము పొంది 108 తిరుపతులలో ఒకటై వెలుగునట్లు, నీవు స్వయంభువై, అర్చామూర్తియై కొలువొందినట్లు నిరూపించు కొనుటకు ఇదివరకువలె నీపూజాదికాలు నిర్విఘ్నంగా జరుగునట్లు చూచుకో.లేకపోతే మేము నిన్ను నమ్మము.

13. మానితంబుగ గరుత్మద్ధ్వజారోహణం బెప్ప డొనర్తువో చెప్పమయ్య
గరిమతో నీ తిరుక్కళ్యాణ సంభ్రమం బెప్ప డెప్పడొ వేగ చెప్పమయ్య
రమతో మహోన్నతరథ మెక్కి తిరువీథు లెప్ప డేతెంతువో చెప్పమయ్య
ధరణి నభ్యాగతదాస ప్రజాబృంద మెప్పడో బలియునో చెప్పమయ్య
వత్సరోత్సవ వీక్షణవాంఛ జనుల
కెపుడు ఫలియించునో యానతీ గదయ్య,

చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఏటి కేడాది జరిగే నీ తిరునాళ్లు చూచుటకు, గరుడ ధ్వజము ఎగురవేయగా కనిపించుటకు, మా అమ్మ రమాదేవితో కల్యాణము జరిపించుకొనుటకు, వీధులలో భార్యతో ఊరేగుటకు, నీ భక్తుల సంఖ్య పెరుగుటకు ఎప్పడు పూనుకొంటావో స్వామీ. మా ఆశ ఎపుడు నెరవేరుతుందో తెలుపవయా స్వామీ!

14. తగునట్లు తిరుమేను తా నామతింపుచు మిన్న పీతాంబరం బున్న దనుచుఁ
గనులతోఁ బుట్టిన కౌస్తుభం బది పోవఁ దక్కు పొమ్మది నీకు తక్కె ననుచు
లలితరత్న ద్యుతి మొలచినట్లు కిరీట
ముత్తమాంగముఁ బాయకున్న దనుచు
మండిత మాణిక్యకుండలంబులు కర్ణ యుగళితోఁ బుట్టినట్లున్న వనుచు
నిండుకొన్నావు గడియించు నేరుపరివె
ప్రోవలువ బ్రారువాణముల్ భ్రాంతి యేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీకు నిత్యనూతన అలంకారములు ఇష్టమన్న మాట అబద్ధమా!నీ పట్టు వస్త్రము ఏనాటిది? నీ కౌస్తుభహారము కనిపించదేమీ? నీ కిరీటము ఏనాటిది? మాణిక్యకుండలాలు ఏ కాలమువి? ఎప్పడు పాత అలంకారములతోనే ఉంటావేమిటి? నీకు కొత్త అలంకారములు సాధించుకొను శక్తి లేదా.

15. వంచన గాదె దివ్యక్షేత్రపతులలో మంత్రార్థకృత్యము ల్మాని యున్న?
నపకీర్తిగాదె లోకాలోకములయందు వత్సరోత్సవములు వదలి యున్న?
నగుబాటు గాదె యవ్వనమతస్థజనులలో నిజదాసకోటి మన్నింపకున్నఁ?
బరిపీటి గాదె యల్పజ్ఞానమతులలో దేవతామహిమంబుఁ దెలుపకున్న?
నేఁటిదా నీప్రతిష్ఠ వర్ణించి చూడఁ
బాడి దప్పిన బలునిందపాలు గావె?

చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించ వలెనన్న ఈ శ్రీకాకుళములో నున్న నీ ఆలయమునకు పూర్వవైభవము తెచ్చుకొనవలెను. అందులకు పూర్వములాగే మంత్రములతో నీ పూజ జరుగవలెను ( లేకున్న ఇతర దేవతలలో అది నీకే అవమానము) ఏటా నీ తిరునాళ్లు సక్రమముగా జరుగవలెను. నీ భక్తులను నీవే రక్షింపకున్న పరవారెవరు రక్షింతురు. ఇప్పటికే ఊగిసలాడుతున్న నీ భక్త సముదాయమును అంకెకు తెచ్చుకొనవలెను. నీ మహిమ చూపి నీ ఆలయమునకు పూర్వ వైభవము తెచ్చుకో.

16. తిరునాళ్లతతీ వచ్చె బరిపరివిధముల నెలమి సామగ్రి జేయింప వేమి?
సేవకు లందందు సేవింప భావింప తిరువీథుల రథంబు ద్రిప్పవేమి?
వృజిన మెల్ల దొలంగు నిజ మంచు బ్రజలెంచు పరమప్రసాదంబు బంచవేమి
దివ్యదేశం బిది తీర్థంబు సార్థంబు చక్రతీర్థము కృప సలుప వేమి?
హరము గావించి నీయన్వయంబు లెత్తి
కీర్తి నిందగ వర్ణించి గేలిపరతు,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీవు నీ పూర్వవైభవమును తెచ్చుకొని నీ రధము వీధులలో తిప్పకున్న, ఉత్సవసమయ జాగ్రత్తలు తీసికొనకున్న, నీ ప్రసాద వినియోగము సరిగా జరుగకున్న శ్రీకాకుళక్షేత్రమహిమ నిలుపకున్న, తీర్ధము, స్వార్ధము ఎండిపోతున్న చక్ర తీర్ధమును కరుణింపకున్న నేనేనీ వంశమును బయటపెట్టి నిందాముఖమున ఎగతాళి చేయుదును.

17. చెల్లింప దగువె వ్రేపల్లెలో గల గొల్లయిల్లాండ్రను గొల్లగొనగ?
మెక్కంగ దగునె మ న్నెక్కిండ్లలో నుట్ల కెక్కి పాల్వెన్నలు డొక్క నిండ?
ముచ్చిల దగునె మళ్ళుచ్చి జలక మ్మాడు మచ్చెకంటుల కోక లిచ్చకముగ?
మ్రొక్కంగ దగునె మం దొక్కపువ్వునకు దా గక్కసించినయాలి కక్కజముగ
నిట్టి నగుబాటుపనులు నీ వెన్ని కలుగ
జేసినాడవు మంచిప్రసిద్ధికుడవె

చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు ఎన్నో అపకీర్తి పనులను చేసినప్పటికి అవి నీ లీలలుగా చెలామణి అవుతున్నవి. కాని నీకు ఇవి తగునా. గొల్లపల్లెలో నున్న అమాయక స్త్రీల శీలమును దోచుకొనుట, దొంగ చాటుగా ఉట్ల మీది పాలు పెరుగు , వెన్న తినుట, స్నానమాడ వచ్చిన పడతుల చీరలను ఎత్తుకెళ్లుట, పారిజాత పుష్పం కావాలంటూ పోరిన భార్య కాళ్లకు మొక్కులు ఏ విధంగా లీలల యా! న్యాయము ధర్మము చూడనక్కరలేదా. నీకు తగిన కార్యాలేనా.

18. అబ్బుకో గలవొ కాయక్లేశ మొనరించు దేవాసురు లటుండ దివ్యరమను
దోచుకో గలవొ చే సాచి లోకము లాచి బలిమహాదాత వైభవము లెల్ల
రా దీయగలవొ సత్రాజిత్తు డీకున్న మాణిస్యమంతక మొక మమత గొల్పి
నాటించ గలవొ సన్నకసన్నె వనంబు పెట్టు మ్రా న్వైకలించి పెరటిలోన
దెచ్చుకొన వేమి వస్త్రాన్న దీపధూప
గంధ తాంబూలములకైన గడన దెలిసె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీ శక్తిసామర్థ్యాలు అర్థించటములో నేనా! నీకు స్వంత సంపాదన లేదా? సామర్థ్యము లేదు. దేవాసుర సముద్ర మధన వేళ అయాచితముగా లక్ష్మిని పొందావు. దేహి అని బలిని అర్థించి భూమ్యాకాశాలు ఆక్రమించావు. సత్రాజిత్తు భామతోబాటు శ్యమంతకము నిచ్చాడు. ఇంద్రుడు అంగీకరించి పారిజాతము నీ పెరటి చెట్టుగా నిచ్చాడు. వీనిలో నీ సామర్థ్యము ఎక్క దయా స్వామీ.

19. తలను బించెపుదండ ధరియించవలె గాని మణికిరీటము బెట్ట మనుజపతివె?
గళమున వనమాలికలు పూనవలె గాని హారము ల్వేయ దేశాధిపతివె?
కరమున మురళి చక్కగ బూనవలెగాని శాతాపి బూనంగ క్షత్రియుడవె?
తనువు గోక్షీరవాసన గుప్పవలె గాని చందనం బలద రాజదె తలంప?
నెల్లలోక మెరింగిన గొల్లవాడ

వేది కుల మింత రాజస మేమి నీకు?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీకులమమిటి (గొల్లకులము) రాజాధిరాజు వలె నీ ఠీవి ఏమిటి? శిరసున నెమలి పింఛము బదులు కిరీటము ధరించి నావు. వనమాలల బదులు మౌక్తిక మణి నీల హారముల మెడ దొడిగి నావు. పిల్లన గ్రోవి బదులు కత్తి చేబూనినావు. గోవులలో తిరుగు నీకుచందన చర్చ కావలసి వచ్చెనా.

20. కన్నవారల మున్ను కారాగృహంబున విడిచి పోతివి నీ కడిమి యేమి?
పగవాడు పురిటిలో బట్టి నెత్తుకపోవ దమకించుచున్న నీ ధైర్య మేమి?
ముద్దుమన్మని గోప్యముగ నాడు బంధింప దెలియనట్లున్న నీ తెగువ యేమి?
వైరిధాటికి నోటి వనధి మధ్యమునందు నిలు గట్లుకొన్న నీ బలిమి యేమి?
నిటిగి తిరి గెన్నడెన్నడో తటి యెటింగి
యొరుల నడచితి వది యేమి భరమునీకు?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు చిన్ననాటి నుండి బలపరాక్రమములు అవసరమునకు చూపలేదు. పసివాడుగా తల్లిదండ్రుల చెరలో వదలి వ్రేపల్లె చేరి నావు. శంబరాసురుడు నీ పుత్రుడైన ప్రద్యుమ్నుని, బాణాసురుడు నీ మనుమని బంధితుల జేయగా, ఏ మెరుగనట్లు నటన చూపినావు. పగతురకు వెన్నిచ్చి శత్రు వినాశము చేసిన భళిరా యంచు మేము మెచ్చుకొంటిమి గానీ నీకు సిగ్గన్పించుట లేదా.

21. భిల్లాంగనాదంతపీడిత ఫలభుక్తి హేయంబు దోఁచలే దింత నీకు
సంక్రందనాత్మజ స్యందన సారథ్య మొరుసుగాఁ దోఁచలే దింత నీకు
గోపాలకానేక గోవత్సపాలనం బెగ్గుగాఁదోఁచలే దింత నీకు
వ్రజబాలికా ముక్తవస్త్రాపహరణము హీనమై తోఁచలే దింత నీకు
నుచ్చనీచంబు లెఱుఁగక యిచ్ఛఁజేయు

చేష్ట లివి భక్తహితమతిఁ జేసి తండ్రు
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీకు కార్యాచరణ విచక్షణ లేదా! శబరి ఎంగిలి తిన్నావు. అర్జునునకు సారథి అయ్యావు. గోపాలుడవై గోవుల మేపావు. గోపకాంతల వలువలు తస్కరించావు. ఇదన్నీ నీవు చేయదగిన పనులేనా? నీకు మంచి చెడులు తెలియకున్నవే! అయినా కొందరు మూఢ భక్తులు నిన్ను సమర్థించుచున్నారులే.

22. విమతభూపతు లెట్లు విముఖులై పాఱిరో రాజపీఠం బెక్కరాని నీకు
కుంభినీధపు లెట్లు కుతుండ్ర నిచ్చిరో కుల మొల్లకయె నీకు గోపకునకు
సుందరీమణు లెట్లు చూచి మోహించిరో క ప్పగు మైచాయ గలుగు నీకు
దాసజనం బెట్లు దాస్యంబు సలిపిరో తిరియువానిని మారు తిరియు నీకు
మమత నీలీల లటు సూచి బ్రమసి రేమొ
తగుదువే యిట్టి ఘనతకు దంభరూప
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

లీలారూపధర! నీవెన్ని నటనలు చూపినావో ఎందరో క్షత్రియులు నీకు తమ కన్యలనిచ్చారు. పరామశాలి కాని నీకు శత్రురాజులు వెన్నిచ్చి పారిపోయారు.నల్లని వాడైన నిన్ను ఎంతమంది కాంతలు మోహించినారు. నీ భక్తులు నీకు దాస్యము చేసినారు. నీకిటువంటి ఉన్నతస్థానము  తగునా.

23. విక్రమాక్రమిత భూచక్రుడౌ హైమాక్షు పొంగణంచుటలు కోణంగితనము
కరగతామృతకుంభ గర్వితాసురకోటి దూలగొట్టుటలు గయ్యాళితనము
కుచపూర్ణ విషదుగ్ధకుటిల యౌ పూతన పేరు మాయించుట పిల్లతనము
కంసపేరీ ద్వారగమనావరోధి యౌ మదకరి నీడ్చుట మకురుతనము
వడిగలతంబులా యివి? గడన యేమి
కొద్దిపను లివి నీ కిది పెద్దతనమె?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,

హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఓ దేవా! నా ఉద్దేశములో గొప్పవి కాని పనులు చేసినా జనులు నిన్ను గొప్పవాడందురు. నీవు భూమిని హిరణ్యాక్షుని బారి నుండి రక్షించావు. అమృతము అసులపాలు కానీయకుండ మోహినిగా మాయపుచ్చి దేవతలకిచ్చినావు. పాలీయవచ్చిన పూతన ఉసురు తీసినావు. మధురానగరిలో నిన్నడ్డగించిన ఏనుగు పీచమణిచినావు.

24. కెరలి కంసుడు నఱక గాచినవాని బారి సోదరి ద్రోచి పాటినావు
సరిపోర నరకు లేక చేతివి ల్లాలిచే నిడి దండ నలరినావు
తెగడి బంధువుల లాజి దిట్టి కొట్టగ నోర్చి వైదర్భి జేపట్టి వచ్చినావు
దర్పకోద్దతి కెంతొ తత్తరపడి నిజ స్త్రీ పదాబ్జముల జే మోపినావు
నీపరాక్రమ మిట్టిది నిఖిలజగము
లాజ్ఞ మీఱక నిల్చుట యద్భుతంబు,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ పుట్టుక ఒక విడ్డూరము. కంసుడు నిన్ను చంపుటకై కాచుకొనుండగా అతనిని మాయ చేసి యోగమాయను అతని కెరగా బెట్టినావు. నరకునితో యుద్ధమాడ లేక విల్లంబులను సత్యకిచ్చినావు. రుక్మిణి వివాహ సమయమున నీ బంధువులే నిన్ను దూరినా సహించావు. మన్మధ తాపానికి తాళలేక భార్య కాళ్ళు మొక్కినావు. అటువంటి నిన్ను అమాయక జనులు దేవుడంటారు.

25. వ్రేపల్లెలో గెల్లవెలదులు గొట్టరా దొడిదొడి యిల్లిల్లు దూఱలేదొ
రాసకేళిక యందు రమణులా యెందఱో చుట్టి పట్టిన బాఱ జూడలేదొ
పదియిఱు వేల భూపకుమారికలు తేరి పాఱ జూచిన మతి బ్రమయలేదొ
ప్రణయవాదంబున భార్య లా యెనమండ్రు గసరివేసిన గూర్మి గొసరలేదొ
తలిరుబోడుల యెదుట దత్తరము గలుగ
నీవు పరరాజముఖమున నిలువ గలవె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీవు చేసే కొంటె పనులు ఎవరికీ తెలియవనుకోక. నీ తుంటరి పనులకు కినిసిన గోప కాంతలు నిన్ను కట్టి కొట్ట బోగా ఇల్లిల్లు తిరిగి పందవలె తప్పించుకొంటివి. రాసక్రీడ యందు మాయపన్ని తప్పించుకొంటివి. పదహారు వేలమంది గోపికలు చూడ నీ మనసు చెడలేదా ! చిగురాకుల వంటి స్త్రీ ల ముందే నిలువ లేనివాడవు, పగతురకు వెన్నియ్యకనిలచి పోరుదువా !

26. ఆలు నిర్వాహకురాలు భూదేవి యై యఖిలభారకుఁ డనునాఖ్యఁ దెచ్చె
నిష్టసంపన్నురా లిందిర భార్య యై కామితార్థదుఁ డన్న ఘనతఁ దెచ్చెఁ
గమలగర్భుండు సృష్టికర్త తనూజుఁడై బహుకుటుంబకుఁ డన్న బలిమిఁదెచ్చెఁ
గలుష విధ్వంసిని గంగ కుమారి యై బతిత పావనుఁ డన్న ప్రతిభఁ దెచ్చె
ఆంధ్రుబిడ్డలు దెచ్చు ప్రఖ్యాతిలేవి
మొదటినుండియు నీవు దామోదరుఁడవె.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ కంటూ స్వయం ప్రతిభా గౌరవాలు లేకపోవటము వలననే కదా నీవు నీ ఇల్లాంధ్రు మీద, సంతానము మీద ఆధారపడవలసి వచ్చెను. భూదేవి నీ భార్యయగుట చేత నీకు అఖిల భారకుడని, లక్ష్మి నీ పత్ని యగుటచేత అష్టైశ్వర్యాలకు నిలయుడవని, బ్రహ్మ కొడుకవటం వలన బహుకుటుంబివని, గంగ నీపుత్రిక యైనందున పతిత పావనుడని బిరుదులగాంచితివి.

27. కడలి రాయనిముద్దుకన్నియ బెండ్లాడి యూచుగా నిల్లట ముండు టేమి
సహజ నొక్కరైను పాండవునకు బెండ్లి జేసితి నీవు పెద్ద వేమి
చిరరతిప్రౌఢను జిన్నబిడ్డని కీవు గూర్చితి వారీతి గూడు నేమి
యుగములనాటి పెన్మగువను ముసలన్న కొగి చేసితివి తగుం దగు మఱేమి
తెలియ నవ్యక్తుడవు గావు తెలిసికొన్న
నిట్టివాడని తెలియలే దెవ్వరికిని
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీకార్యాలు చూడ నిన్నెట్లు అర్థం చేసికోవాలో తెలియకున్నది. సాగరకన్య అయిన లక్ష్మిని

పెండ్లాడి ఆ సాగరములోనే నివాసమేర్పరచుకొని ఇల్లట మున్నావు. నీ చెల్లెలు సుభద్రను నపుంస కుడైన పాండవ మధ్యమున కిచ్చావు. ఇది నీకు పాడియేనా! రతిలో నేర్పరియైన రతిని అమాయ కుడైన ప్రద్యుమ్న సతిగా చేశావు. వయసులో పెద్దదియైన రేవతిని నీ అన్న కిచ్చి పెండ్లి చేయించి నావు. ఈ కార్యములన్నియు నీకు తగనివి.

28. నీజ్యేష్ఠపుత్రు డెన్నికకు రాని యశాశ్వ తపు బను ల్సేయు సంతతము జగతి
వేరొక ముద్దుకుమారు డందఱిమోహ లతల స్త్రీపురుషుల లంకె బెట్టు
నీతలోదరి లోకమాత పక్షాపక్ష దృష్టి జంచలవృత్తి దిరుగుచుండు
నీ వనన్యకృతాది నిబిడమాయావిధా నుల జేయు దెవ్వరి దొలగనీక
నొకరికంటె గుణాధికు లొకరు మీరు
ఇంత చక్కన దెలిసె మీయంటివరుస,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీ కుటుంబ గౌరవము నెన్న తరమా! నీ కొడుకైన బ్రహ్మ అశాశ్వతమైన సృష్టి చేయుచు న్నాడు. నీ మరోకొడుకు స్త్రీ, పురుషుల ఆకర్షణకు కారకుడవుతున్నాడు. నీ భార్య లక్ష్మి చంచల అయి ఇల్లిల్లు తిరుగుతుంది. నీవో అందరిని మాయావశులను చేస్తావు. అందరూ ఒకరిని మిం చిన వారే అయి ప్రజలను బాధిస్తారు.

29. సకలంబు నీవ యై యొకమఱ్ఱియాకుపై నిచ్చఁ బరుండునాఁ డెంత గలవొ!
తన బిడ్డఁ డని యశోదాదేవి పొత్తుల నిడుక ముద్దాడునాఁ డెంత గలవొ!
తక్కులమారత్త దక్కించుకొనఁగ ని న్నెత్తుక పెంచునాఁడెంత గలవొ!
భయలేశ మెఱుఁగక బల్మాము పడగపై గంతులు వైచునాఁ డుంత గలవొ!
పరువు గలవాఁడ నేమి ప్రాఁబల్కు లందుఁ
దెలియ వరిముక్కు ముల్లంత గలవొ! లేవొ!
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ నీ రూప వైచిత్ర్యమేమని వర్ణింపను. ప్రళయ వేళ వటపత్ర శాయివైన శిశువును.

యశోద ప్రేమతో ముద్దాడిన పసిగుడ్డువు. నీ మేనత్త చంకన వేసుకొని ప్రేమతో సాకిన పసి వాడవు. కాళీయ ఫణిపడగలపైన ప్రళయ తాండవ మాడిన పసివాడవు. వేదములలో నీ సూక్ష రూపత వర్ణింపబడింది.

30. కల్లరు ల్గాని వ్రేపల్లెవా రందఱు హర్షింప నచట నీయాట సాగె
మధురాపురీవరమనుజు లామోదించి మన్నింప నచట నీమాట సాగె
ద్వారకాపట్టణధన్యులు నను గోరి కొల్వగ నచట నీకొల్వు సాగె
గరిపురధర్మజుం డురురాజసభ నిన్ను భూషింప నచట నీమురువు సాగె
నెరుక మాలినవారు నీపరువు దలతు
రేమి నీపొంకములు సాగు నేమి యచట?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

వ్రేపల్లె వాసులు అమాయకులయి నిన్ను నమ్మి కొలిచారు. మధురాపుర జనులు సమ్మతించి గౌర వించి నిన్ను పెద్దను జేశారు. ద్వారక జనులు నిన్ను కోరి కొలుచుటచే అక్కడ కొలువు తీరితివి. ధర్మరాజు సత్కరించుటచే నీ కోరిక తీరినది. అమాయకులే నిన్ను నమ్ముదురయా ప్రభూ.

31. దూడలలోఁ బెరదూడ మేయఁగఁజూచి యట్టె పట్టుక చావగొట్టలెనె
పొడవ రా వేగ నాబోఁతుకొమ్ములు పట్టి విడువక దానిపే రుడుపవలెనె
ముక్కతోఁ బెనకిన కొక్కరాయినిఁబట్టి వెర వొప్పఁగా మెడ విఱువవలెనె
తన్ను బో తని మృగాధమ మంచు నెంచక తొడరి గార్థభమును ద్రుంపవలెనె
యేమి ఘనకార్యములు చేసి తిద్ధరిత్రి
నెన్నటికి నీ వొనర్చిన విట్టిపనులె
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు చేసిన ఘన కార్యాలు వత్సాసురుడు (దూడ) వృషభాసురుడు (ఆబోతు) బకాసురుడు (కొంగ) ధేనుకాసురుడు (గాడిద) వీనిని చంపుట. ఇదేనా నీ సాహసము. స్వామీ!

32. కవ్వడి కెంత చక్కగ బోధ చేసిన నితరహింసాకర్మ మిష్టపఱవ
రాయబారం బెంత రసికత నడిపిన ననికి భారతుల నాయత్త పఱుప
విశ్వరూపం బెంత విమలత జూపిన నోర్వని కురురాజు నులుకు పఱుప
నిలుబట్ట నెని యెంత చెలిమిగ బలికిన నవల సుయోధమ నాసపఱుప
పోరు చంపక చుట్టముల్ పోర నీల్గ
జూచుచుంటివి యేనాటి చుట్ట మీవు?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

గీతాబోధ అర్జునుని చైతన్య పరచుటకే చేసినావు. యుద్ధము నీ ఇచ్ఛయే. దుర్యోధనుని రెచ్చగొట్టి, భయపెట్టి యుద్ధము చేయించి నావు. అతని నమ్మించుటకు ఆయుధము పట్టనన్నావు. నీ బంధువులంత మరణించిన పట్టనట్టూరుకొన్నావు. ఇది నీకే సాధ్యమయినది.

33. శ్రీమద్వికుంఠపురీ వరేశుడ వయ్యు, గొల్లెపల్లెల నుండ గోరు టేమి?
యక్షీణలక్ష్మీ కటాక్షవీక్షుడ వయ్యు ద్రోవ లే కింటింట దోచ నేమి
భూరి చతుర్దశ భువనావనుడ వయ్యు గడువేడ్క దొఱ్ఱుల గాయ నేమి
సన్మునిదేవతా సంభావితుడ వయ్యు నాలకాపరులతో నాడ నేమి?
గొప్పలో గొప్పవాడవు కొలదిలోన
గొలదివాడవు నిన్నెట్లు గొలువ వచ్చు?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ పరస్పర వైరము లయిన నీ గుణములు ఎలా సమన్వయ పరచుకోవాలో తెలియకున్నది. వైకుంఠానికి ఏకైక పాలకుడవై గొల్లపల్లెలో నివాసముంటావు. లక్ష్మీశుడవైన నీవు ఇల్లిల్లు తిరిగి పాలు వెన్నలు దొంగలిస్తావు. పద్నాల్గు లోకాలకు ఏలికవైనా ప్రేమతో పశువుల కాస్తావు. సమస్త మునిగణం, దేవతాగణం నిన్ను భక్తితో కొలుస్తూండగా నీవు గొల్లబాలురతో ఆటలాడుతావు. నీవు ఘనులలో ఘనుడవు. అల్పులలో అల్పుడవు. కొద్ది గొప్పల తేడాలేక అందరియందు సమదృష్టి కలవాడవు.

34. దుర్యోధనుం డవధ్యుడ పంచ మానె గా కలుక బంధింపగా దలప లేదె?
గోపాలుడవు పూజ గొందువేర యని సభ నిన్ను దిట్టడే చైద్యుడెదిరి?
నీలాంఛనంబుల బోలు చిహ్నలు దాల్చి తానె నీ వనడె యుద్ధతిని బౌండ్రు
డెవ్వరు బట్టలే రేను బట్టెద నంచు యవనుండు దరుమడే యాహవమున
నృపులు కొందఱు వెఱచిరే నీకు మున్ను
ప్రాణముల కొసపడరేని భండనమున,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

దుర్యోధనుడు దూతలచంపరాదని నిన్ను కట్ట ప్రయత్నించెను. గొల్లవాడు పూజలకు అర్హుడు కాడంచు చేది రాజు దుర్భాష లాడెను. నీ యొక్క శంఖ చక్రముల ధరించి తానే వాసు దేవు డంచు డంబికములు పోయె పౌండ్రకడు. కాలయవనుడు నిన్ను పట్టెదనంచు రణభూమి నుండి తరిమెను. ప్రాణములపై తీపి యున్న రాజులు భయపడినట్లు నటించిరి.

35. రాజు లెవ్వరు బంక్తి భోజన మిడకున్న దాసునింట భుజించు తనియలేదొ?
బంధువు లెవ్వరు గంధ మీ కుండిన మువ్వంకలది పూయ మురియలేదొ?
దొర లెవ్వరును బూలసరము లీకుండిన దెలిసి మాలికు డీగ నలరలేదొ?
ప్రభువు లెవ్వరు వస్త్రబహుమాన మీ కున్న దెచ్చి యిచ్చిన చాకి మెచ్చలేదొ?
పాటి సేయంగ నేరాజు బందుగుడవొ?
మున్నె నీపస దెలిసిన దెన్న నేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

రాజుల సహపంక్తి భోజనము వలదని విదురునింట భోజనము చేసినావు. చుట్టములు నీకు మైపూత ఎడరని మూడు వంకరల కుబ్జ పూజింపగ మురిసినావు. సుదాముడిచ్చిన మాలలతో, చాకలి ఇచ్చిన వస్త్రములతో మురిసినావు. ఎవరైన నీకు ఏమన్న ఈయవలెనన్న నీ శక్తి వారికి తెలియవలె కదా!

36. నాగలి రోక లన్నకు నిచ్చి శంఖాది పంచాయుదమ లీవు పట్టినావు

తాటిటెక్కెంబు కోల్తల పెద్ద కెత్తించి గరుడధ్వజం బీవు గట్టినావు
వెలరాని కళవోని వలువ జ్యేష్ఠున కిచ్చి కనకాంబరం బావు గట్టినావు
మధ్య మగ్రజునకు మత్తిల ద్రావించి జున్ను పాల్ పెరు గీవు జుఱ్ఱినావు
తగవరివె యన్నదమ్ముల ధర్మ మీవె
తీర్చవలె గాని మఱియొండు తీర్చగలడె.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీవు బహునేర్పరివై అన్నదమ్ముల మధ్య చాల బేధము కల్పించినావు. నాగలి, రోకలి అన్న కిచ్చి, శంఖ చక్రములవంటి పంచాయుధములు నీవు ధరించావు. నీవు గరుడధ్వజము వాడుత అన్నకి తాళ ధ్వజము కల్పించావు. విలువైన పట్టు వస్త్రములు నీకు, పనికిరాని వస్త్రములు అన్న కా ? అన్నను మత్తులోముంచి వేసి, నీవేమో పాలు, వెన్న దొంగవలె మెక్కినావు. ఎందుకయా స్వామీ నీ కెంత బలపక్షము.

37. అప్పనంబులు గొను నఖిలదిగ్మండలే శ్వరులచే వేంకటాచలనివాసు
డరుదుగా నఱవదా ఱగు రసంబులు మహా భోగంబు గొనునీలభూధ్రవరుడు
పానకం బంది సాబాలు భక్తుల కిచ్చి యెసగును మంగళాద్రీశ్వరుడండు
పుట్లకొలది మైపూతగా గొను మంచి గండంబు సింహనగ ప్రభుండు
సాటిసాములరీతి నిచ్చోట నీవు
మూర్తిమత్వంబు జూపక కీర్తి గలదె?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఓ శ్రీకాకుళ ఆంధ్రదేవా! ఇతర స్థలములలో (అనగా తిరుపతి లో సమస్త దిక్పాలుర నుండి కాన లందినావు పూరిలో అరవై ఆరురుచుల మహాభోగమందుకున్నావు. మంగళగిరిలో పానకమురచి మరిగి భక్తులకు సగమిచ్చినావు. సింహాద్రిలో చందనపుమై పూత లలదినావు) జరుగు భోగములను శ్రీకాకుళములో ఎందుకయా త్యజించినావు. దానికే నీకిచట పేరు వచ్చుట లేదు.

38. బొచ్చెచేపకు నైన మచ్చరం బున్నది తాబేటి కైన సత్త్వంబు గలదు

డీకొన్న నడవిపందికి గల్గు రోసంబు తెఱనోటినరు డైన దెగువ సేయు
బొట్టివానికి నైన దిట్టతనం బుండు బాపని కైన దర్పంబు గలదు
చుంచురాజున కైన శూరత్వ మున్నది ముసలికి నైన జేపుష్టి గలదు
సిద్ధ మాభీరుడవు నీవె బుద్ధి నెంచ
గలికి వై యేమి సేయగ గలవొ కాని,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ నీవు నీ ఒక్కొక్క అవతారములో ఒక్కొక్క గుణమును గ్రహించినావు. ఇక కల్కి అవతార ములో ఏమి చేస్తావో, ఏమి చేయలేవో వేచి చూడవలసినదే.

ముత్స్యావతారము - రోషము
కూర్మము - బలము
వరాహము - ధైర్యము
పరుశురాముడు - తీవి
శ్రీరాముడు - పరాక్రమము
బలరాముడు - హస్తబలము
గోపాలకుడు - పిరికి తనము

అన్ని అవతారములకు అన్నీ ఇచ్చివేసిన ఇంకేమీ కల్కి అవతారములో చేయలేవని తోస్తున్నది.

39. మును నందగోవత్సముల గాయునప్పడు సనునయించిరె కంజజాది సురలు?
విటచోర చేష్టల వ్రేపల్లె దిరుగు నీ దగుమ్రోల నచ్చర లాడినాదె?
నరరథాశ్వముల సంగరవీథి దోలునా డెంచి దిక్పతులు భావించినారె?
మగధేశుదాడికి మధుర వీడినవాడు దేవర్షులెల్ల గీర్తించినారె?
యల్పునిగ నెంచినారె? లోకైకనాథ
నాథునిగ నెంచినారె ముప్దరణి? జెపును,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ నీవు జగత్పాలకుడివా, కావా? అన్న సందేహము కలుగుతున్నది. ఎందుకంటే పశుల కాపరి వైనపుడు బ్రహ్మేంద్రాది దేవతలు నిను ఓదార్చలేదు. గోకులంలో కొంటె చేష్టలు చేయు

నప్పుడు ఏ అచ్చర కన్నెలు నీ ముందు నాట్యము చేయలేదు. పార్థసారథి వైనపుడు ఏదేవతలు నిన్ను పొగడలేదు. జరాసంధునికి వెన్నిచ్చినపుడు ఏ దైవము మెచ్చలేదు. ఎందుకయా నిన్నింత అల్పముగా చూచినారు.

40. పూతనాకుచ కుంభపూర్ణ విషస్తన్య పాయివై బ్రదికిన భాగ్య మేమి?
కాళియాశీ విషగ్రసన ప్రమాదంబు గడచి జీవించిన ఘనత యేమి?
చాణూరమల్లదో: స్తంభ ఘట్టన కోర్చి లబ్ధజయుడ వైన లాభ మేమి?
సాళ్వరాజామోఘ శక్తిప్రయోగండు మరలించుకొనిన సామర్థ్యమేమి?
బడుగుదాసరివలె నన్న వస్త్రములకు
బరుల కాశింతు విచట నీపంత యేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ ఎన్నియో ఘోర ప్రమాదముల బారినుండి (పూతన, చాణూరుడు, సాళ్వరాజు) బయట పడిన నీవు దీనుని వలె అన్న వస్త్రములకు ఇతరుల నాశ్రయించినావు. ఇందులకేనా నీవు బతికి బయటపడినది. నీ పట్టుదల ఇంతేనా ?

41. పట్టి గొల్లది రోట గట్ట నోపిన నీకు రోసంబు లే దన్న నీసు గలదె?
జారచోరాదిచేష్టల బ్రవర్తిల్లు నీ కపకీర్తి యన్న భయంబు గలదె?
భార్యచే దన్నులు బడ్డవానికి నీకు లజ్జ లేదని యన్న లాగవంబె?
కుండుంటు  లే దని కొసరి మెక్కిన నీకు హీనత లెంచిన న్యూన మగునె?
కోరి దాసులు నిన్నెంత దూరుచున్న
బంత మున్నదె నీ కిసుమంత యైన?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ నీకు రోషము, సిగ్గు, పౌరుషము, పట్టుదల లేవా? నీ నిజభక్తులు నిన్ను దూషించినా మిన్నకున్నావు. యశోద రోటికి కట్టివేసినా రోషపడలేదు. దొంగతనాలకు పాల్పడిన అపఖ్యాతి కి కుంగలేదు. నీ ప్రియసతి తన్నులకు సిగ్గు పడలేదు. ఏమి నీ మాయ.

42. కడు దొంగతనమున గని తల్లి వైచిన దనబిడ్డనిగ బెంచె నిను యశోద
జనని గర్భము దించుకొనిన వేఱొకతల్లి కడుపు జేసికొనంగ గలిగెనన్న
తండ్రి వివాహయత్నము సేయ నొల్లక తగులుక వచ్చె నీధర్మపత్ని
యన్న రారాజు కీనున్న నీసోదరి యింటికి జోగిరా నంటుకొనియె
నిట్టి నీసంప్రదాయంబు గుట్టు బెట్టు
రట్టు సేయురు గనుము నాబట్టుతనము,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ కుటుంబ గౌరవము ఏమయా స్వామీ. కన్న తల్లి నిన్ను కని పారవేసిన యశోద దగ్గర ముద్దు బిడ్డగా పెరిగావు. నీ తల్లి ఏడవ గర్భమును, మరో తల్లి రోహిణికి మార్చినావు. రుక్మిణి తండ్రి వివాహ ప్రయత్నము భంగపరచి నీతోపారి వచ్చినది. నీ ముద్దు సోదరి అన్న ఏ మార్చి పార్దునితో పారిపోయినది.

43. పక్షంబు గల దండ్రు పాండుపుత్రులయందు పాండవుల్ పడినట్టి పాటు లేమి!
పూర్వజన్మ మునందు బూజించె గజ మండ్రు గజరాజు పొందిన గాసి యేమి?
యల కుచేలునకు బాల్యస్నేహితుడ వండ్రు నెటి గుచేలుడు పడ్డనెవ్వ లేమి!
ప్రహ్లాదు డాజన్మ భక్తియుక్తుం డండ్రు ప్రహ్లాదు డొందిన బాధ లేమి;
యెతయాలస్యమున వారి నేలివాడ
విట్టిదే నీదయారసం బెంచి చూడ,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

దీన దయాళువన్న పేరు నీకు వట్టిది. పాండవ పక్షపాతి వయి వారినన్ని కష్టములు ఎందుకు పడనిచ్చితివి. గజరాజు నంత అలయించుటకు కారణమేమి. కుచేలుని అంతగాసి పెట్టుటకు అతడేమి పాపము చేసెను. ప్రహ్లాదుని అంత హింస పెట్టుటకు నీకు మనసెట్లు వచ్చెను. నువ్వు నిజముగా దీనుల బ్రోచువాడవే అయిన వారి కష్టములు ఎందుకు పడవలెను.

44. అనఘ మౌ విప్రసత్రాన్న మెంగిలి జేసి తీవె మున్ క్రతుభోక్త నేనె యనుచు

సవతి తల్లికొమాల్ళ సమయించి తందటి దరుగని రాక్షసాంతకుడ ననుచు
బందువు లన్యోన్య వైరానమతులుగా నడచితి భూభారహారి ననుచు
బలిమి నన్యస్త్రీల బట్టితి వెందటి నస్థలద్బహ్మ చర్యమతి ననుచు
లోకమున నడ్డ మెవ్వరు లేకయునికి
హద్దు లేకిట్లు నడచితి వళుకు మాలి,
చిత్ర చిత్ర ప్రభాల, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఎవరు నిన్ను కాదను వారు లేరని భయభక్తులు లేకుండ ప్రవర్తించు చున్నావేమి స్వామీ! యజ్ఞ భోక్త ననుచు హవిష్యాన్నమును ఎంగిలి చేయుచున్నావు. రాక్షస సంహారకుడనని పినతల్లి పుత్రుల శేషము లేక వధించినావు. భూభారము తగ్గింతునని బంధువులు పరస్పరము చంపుకొనునట్లు చేసినావు. అస్థలిత బ్రహ్మచారిననుచు పరస్త్రీల బలిమిని పట్టినావు.

45. ఆది యోగ్యంతరం గాలానబంధంబు వలలించుకొన నీకు వశము గాదో!
వేదాంత సకృద చుంబితల మంత్రావర్ణ సల గుహలుండి రానలవి గాదో!
నిమి షార్ధనిమిషాదినిత్యవేళాచక్ర గతి నిరోధించి రాఁ గ్రమము గాదో!
వక్రకంటక సంకవత్రూ్కరజనమనః కాపథంబులను గాల్మోపరాదో!
యేమి యాలస్య మిది నీకు నేల సకల
జంతుసంతాన రక్షావిచక్షణునకు
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

సర్వప్రాణులను రక్షించుటలో నేర్పరివైన నీవు మమ్ము రక్షించుటలో జాగుచేయుటకు మహర్షులు తమఅంతరంగముల నించి నిన్ను బయటకు రానీయుటలేదా! లేదా వేదాంత సర్గల మంత్రము ల నుండి బయల్వెడలుట సాధ్యముకాలేదా ? కాలచక్రపు వేగము నుండి తప్పించుకో లేవా ? క్రూరాత్ముల మనసున కాలూన వీలుపడలేదా ? ఏమిటయా ఈ ఆలస్యము  కారణము బోధించు స్వామీ !

46. కలిన స్తనంబుల ఘట్టించి దట్టించి జడలచే మోది నున్నోడల నదిమి

పలుగంట్లు చేసి గోరుల నాటి దొమ్మిగా యువతీ సహస్రంబు లుపరతాది
బంధనంబుల నిన్ను బైకొని తమి రేచి రమియింప నిదురింప రాక నాటి
బడలిక దీఱ నాపగ రాని సుఖనిద్ర బవళించియున్నట్టి భావ మిచట
దోచుచున్నది సంపుల్లతోయజాక్ష!
మేల్ బళా! యింక జాగేమి మేలుకొనవె!
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ నీవు కన్యల రతిక్రీడ విశేషములతో బడలి నిద్రించు చున్నావు. ఇకనైనా మేలుకొని మమ్మే లుకోవయా.

47. నీబొడ్డుదమ్మిలోనికి జొచ్చి చూచిన నలువకు నీలోతు దెలియకున్నె?
బహుసహస్రాంగనా గృహముల నినుగన్న మునిరాజు నీమాయ గనకయున్నె?
నీ విశ్వరూప మెన్ని జేసి పొడగన్న నరుడు నీ యురువు దా నెఱుగకున్నె?
తనమనఃపీఠి నిన్ననిశ మారాధించు హరుడు భలత్తత్త్వ మరయకున్నె?
గరువ మేటికి నీమర్మ మెఱుగ రనుచు
దెలిసిన మహాత్ములను నైన దెలియకున్నె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ రహస్యాలు ఎవరికీ తెలియవని భావింపకు. బ్రహ్మ, నారదుడు, అర్జునుడు, త్రినేత్రుడు నీ స్వరూప స్వభావాలను ఆకళింపు జేసుకొన్నారు.

48. పురుషాకృతిగ నిన్ను గుఱుతు బట్టగ రాదు స్త్రీమూర్తి వనుచును జెప్ప రాదు
పరగ నపుంసకభావ మెన్నగ రాదు రూపంబు గల్గు టెఱుంగ రాదు
గుణవంతుడ వటంచు గణుతింపగా రాదు మర్యాద దెలియ నేమతికి రాదు
కులజుడ వనుచు నిక్కువము జెప్పగ రాదు స్థల మెక్కడనొ కాని తెలియ రాదు
వస్తునిర్దేశ మొనరింప వశము గాని నిన్ను వర్ణింపరాదయా నిశ్చయముగ,

చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు నిరంజనుడవు, నిరాకారుడవు, నిర్వికల్పుడవు స్వామీ! నీ స్వరూప స్వభావాలను గ్రహించుట మా బోటి వారికి సాధ్యమా.

49. నమ్ముదు రేరీతి నారదు నాత్మజ్ఞు మానిని జేసిన మాయవాని?
దలతు రేరీతి నల్ దలల దయ్యము నోలి బొడ్డుదమ్మిని గన్న పురుషమణిని?
భూషింతు రేరీతి పుష్పబాణవిరోధి విషయభ్రమితు జేయు వేసగాని?
భాషింతు రేరీతి బ్రహ్మాదిమశకపర్యంతము గలిగిన వింతవాని?
నిన్నెఱి గెఱింగి యందఱు నన్ను తింతు
ఎవ్వరికి నీవు కావలె నెంచి చూడ?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నిన్ను తెలుసుకొన్న వారే నిన్ను పొగడెదరు కాని సామాన్యులు కాదుకదా! నారదుని స్త్రీ చేసినావు. బ్రహ్మను నాభినుండి జన్మింప జేసినావు. శివుని కాముకుని చేసినావు. అణువు నుండి అంతరిక్షం దాకా అంతానీ రూపమే కదా?

50. ఎక్కడ నీకన్న దిక్కులే నట్ల నిన్నర్చింతు రబ్జగర్భాది సురలు
మఱి యెందు గతి లేనిమాడ్కి మహామునుల్ నీ యందె లక్ష్యముల్ నిలుపు
కొందు
రిల దరణోపాయ మెందున లేనట్లు సజ్జనుల్ నీ కథల్ చదువుకొండ్రు
పగతుర మెయ్యెడ బ్రతికెద మన్నట్లు దునిసిరి నీచేత దనుజు లెల్ల
దత్త్వ మరసిన శుద్ధబుద్ధస్వరూప
మింత యధికార మెన్నటి దేమి చెపుమ?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీకు ఇంతటి అధికారము ఏనాటిదో ఎట్లు లభించినో. బ్రహ్మాది దేవతలు నీవే పరమదైవమని పూజిస్తారు. మునులు నిన్నే ధ్యానిస్తారు. ఉత్తములు నీ మహిమలే ముక్తిని కల్గిస్తాయని భావిస్తార నీకు విరోధులయిన రక్కసులు నీచే మరణిస్తారు.

51. ఆడించెదవు బొమ్మలాటవాఁడును బోలె సర్వచరాచర జంతువులను
కనుకట్టు గట్టెదు గారడీండును బోలె మిథ్యాప్రపంచంబు తథ్యముగను
వేర్వేఱఁదోఁతువు వేషధారియుఁ బోలెఁ బహువిధదేవతాభత్రకళలఁ
దెలివి మాన్పుదువు జక్కులవాని చందానఁ బ్రజల సంపద్రంగవల్లిఁ జేర్చి
యిట్టివే కద నీవిద్య లెన్నియైన
నింక నేమిట ఘనుఁడవో యెఱుఁగరాదు.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

లెక్క లేని నీవిద్యలన్ని మోసపూరితాలేనా స్వామీ! జంగమ స్థావరాత్మకామయిన జగతిని తోలు బొమ్మలాడిస్తావు. వింధ్యా జగత్తును యధార్ధమన్నట్లు భాసింప జేస్తావు. వేషగానివలె సమస్త దేవతా రూప మవుతావు. మాంత్రికుని వలె మాయలో ముంచి తేలుస్తావు. ఇంకెన్ని మోసములు నేర్చితి వయా స్వామీ.

52. కూరిమి నల తంతిగొట్టు సన్యాసితో ముచ్చటించెద వేమి పుణ్యమూర్తి
సాటిగా వెలిగొండవీటి జంగము చెల్మిఁ బచరింతు వేనాఁటి బాంధవుండు
వెలిపాపపాన్పుపైవేడ్కతోఁ బవళింతు వది యేమిభోగిభోగాంతరంబు
పొరుగిండ్ల ఒకేప్రొద్దుఁబోరాఁదలఁచునింతిఁ బాయకుండెద వేమి భాగ్యలక్ష్మి
మంచి సహవాసములు గల్గె నెంచి చూడ
నీకె తగు నట్టివారితో నెనరు నెఱప.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ స్నేహములన్నియు పరమ విచిత్రములు స్వామీ, నారదునితో ముచ్చట్లు పెడుతావు. జంగం దేవర (శివుడు) నీకూర్చు నెచ్చెలి. శేషుడు నీ పాన్పు అది నీ భోగమా! ఇల్లిల్లు తిరిగే లక్ష్మిని నీ వక్ష

స్థలమందు చేర్చి ఏలుతున్నావు. ఇంత వల పక్షమా నీకు.

53. అఖిల పోషకుఁడవ న్నాఖ్యమాత్రమె కాని కర్తవు నీవె భోక్తవును నీవె
యక్షరుండ వను ప్రఖ్యాతి మాత్రమె కాని చర్చింప వేఱొండు సాక్షి గలఁడె?
సుగుణాబ్ధి విని నిన్ను స్తుతి యెనర్చుటెకాని నిర్గుణం డెవ్వఁడు నీకు మించ?
విశ్వాత్ముఁడ వటంచు వినుతించుటయె కాని చొచ్చి నిన్నెవ్వఁడు చూచినాఁడు?
వినికిడియెగాని నిన్ను నీ విశ్వములను
మొదలెఱుంగదురే నిజంబునకుఁ జెపుమ.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

అసలు నీ గురించి, నీవు సృష్టించిన ఈ జగతి కూర్చి ఎవరికి తెలుసు, చెప్పకొనెడి మాటలు వినటం తప్ప. జగత్తును పోషించువాడ (భర్త) వన్న పేరే గాని కర్తవు, భోక్తవు కూడా నీవే. నీవు నిర్గుణుడవు. శాశ్వతుడవు. విశ్వాత్ముడవు అని ఖ్యాతి గడించావు.

54. ఒక గుణంబున నీవె ప్రపంచంబుఁ గల్పించివి వభూత కల్పనముగ
వేఱొక గుణముచే విశ్వవిశ్వప్రాణ రక్షణం బొనరింతు వక్షయముగ
మఱి యొండు గుణముచే మండలంబులు గూడఁ జెఱిపి వేయుదువు నిశ్శే
షముగను
నిర్గుణంబున నీవె నిదవకాశంబుగాఁ బట్టకయుందువు బయలు మెఱిసి
గుణ మొకటిగాదు తెలిసిన ..... లేదు
చేరి నినుఁ గొల్వరాదు, వచింపరాదు,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ సత్వ, రజో, తమో గుణములచే ఈ జగతి సృజించి, రక్షించి, నాశనము చేస్తున్నావు. గుణరహితుడవి సర్వవ్యాపకుడైనావు. నీవు గుణాతీతుడవు. మాకు నీ గురించి లేశమైనా తెలియనపుడే విధముగా నిన్ను కొలిచి, పొగడగలము స్వామీ.

55. జీవిని జీవి బక్షింపఁ జేసితి వింతె కొని పెట్టినావె చేతనుల కెల్ల?
జేసినంత భుజింపఁ జేసినా వింతె కా కెక్కువ లెవ్వరి కిచ్చినావు?
కర్మసూత్రంబునఁ గట్టి త్రిప్పెదవు గా కిచ్చ నొక్కనిఁ బోవనిచ్చినావె?
వెసఁబృథక్త్వకృతుల వేఱుఁబెట్టితివి గా కందఱి కైకమత్య మిడినావె?
తెలిసె నీరక్షకత్వంబు దేవదేవ!
వేఱె గతి లేక నిన్ను సేవింప వలసె.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవేదో మాకు చాల చేశావని పొగడటము అనవసరము. ఒక జీవిని వేరొక జీవికి ఆహారము చేశావు. కర్మాను సారము కష్ట, సుఖముల, సుఖదుఃఖముల ననుభవింపమన్నావు పాప పుణ్యాను సారము జీవిక నడుపమన్నావు మనుషలలో రకరకాలుగా విభజించి, వారిలో రకరకాల అభిప్రాయాల నేర్పరచినావు. ఇంతేగా మాకు నీవు చేసింది మాకింత కంటే ఒరిగింది ఏమిటి.

56. నీరుపట్టుగ నుంట నారయాణుఁడ వండ్రు నారాయణాఖ్యాధికార మేమి?
బలిసి యంతట నీవె గలుగ విష్ణుఁడ వందు రావిష్ణునామప్రభావ మేమి?
ముగురు నీవై వెలుంగఁగఁ గేశవుఁడ వండ్రు కేశవాభిఖ్యాప్రకాశ మేమి?
సిరికి మగండవై మెరయ శ్రీపతి వండ్రు శ్రీపతి నాయప్రసిద్ధి యేమి?
పెట్టుపేరు లనేకముల్ పుట్టుపేరు
గుఱు తెఱింగిన నీమూల మెఱుఁగవచ్చు.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

అసలు నీపేరు, పుట్టు పూర్వోత్తరాలు ఎవరికి తెలియవు. నీ నామాలు నీమూలం తెలిసికొనుటకు ఉపయోగపడవు. ఎందుకంటే భక్తులు నిన్ను వివిధరకాలుగా వారి ఇచ్ఛానుసారం నారాయణుడని, విష్ణువని, కేశవుడని, శ్రీపతి అని పిలిచి కీర్తించుచున్నారు.

57. వేఁడని చూడక విపినవహ్ని జ్వాలఁ ద్రావెదో తేనియఁ ద్రావినట్లు
భారమంచనక గోవర్ధనపర్వతం బెత్తదో పూబంతి యెత్తినట్లు

విషపుంజమనక నాభీలాజగర జిహ్వఁ జింపెదో ప్రాబట్టఁజింపినట్లు
వెన నసాధ్యుండని వెఱవక నరకుని నఱికెదో పార్వేఁట నఱికినట్లు
భక్త సంరక్షణ త్వరా పరవశతను
జేసినావేమొ యూరక సేయఁగలవె?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ సాహసకార్యాలన్నీ నీ భక్తుల రక్షించుటకే కదా . (దావాగ్ని తేనె వలె మింగుట, గోవర్ధన గిరి కొనగోట నిల్పుట , కొండ చిలువను చీల్చుట, నరకాసుర సంహారము ఇలాంటివి)

58 వత్సాపహరణ గర్వము మాని యజుఁడు దా నపరాధి ననుచు సాష్టాంగ మెఱఁగె
భవుఁడు బాణున కాజి బాసట యై వచ్చి భక్తునిఁబట్టిచ్చి ప్రణుతిఁ జేసె
వజ్రి శిలావృష్టి వర్షించి లజ్జించి తప్పఁ జేసితి నంచు దండ మిడియె
సమవర్తి భీతి నంజలిఁజేసి యాత్మలో కస్థితు గురుపుత్త్రుఁగాను కిచ్చె
క్షోణిఁ బుట్టుక మాలిన గొల్లవాని
నిన్ను నావేల్పు లోడింప నేరరేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

బ్రహ్మాది దేవతలు నీ పై జాలిపడి నీకు ఓడినట్లు నటించినారంతే, లేతే వారి కోటమి ఏమిటి. (బ్రహ్మ గోవులను, గోపాలకులదాచి పరాభవింపబడెను. ఇంద్రుడు రాళ్ల వాన కురిపించి ఓడి పోయెను. శివుడు తన భక్తుడైన బాలుని అప్పగించి పారిపోయెను యముడు తన దగ్గరి గురు పుత్రునప్పగించెను.

59. కొనముట్ట హెచ్చుతగ్గుల ప్రాఁతసుద్దుల తాత పుస్తక మొకఁడాతతాయి
మ్రుచ్చిలి నీటిలోఁజొచ్చిడాఁగిన వాని పావనతేమి? వెంబడిగఁబెద్ద
కోఱమీనంబవైయాండు సంద్రముల్ నిముసంబులో నీది నెమకి వాని
డొక్క వ్రక్కలుగాఁ గఱుక్కున బరిఁగోసి కడలేనినుడువు లెక్కటికి నోట
మాట వెల్లని వానికి మగుడనిచ్చి

యింతపనికిని నవతారమెత్తితీవు!
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ మత్స్యావతార కారణము సోమకు ద్రుంచి వేదముల తెచ్చి బ్రహ్మకిచ్చుట కొరకెకదా!

60. అబ్ధిపయఃపాత్ర మద్రిరాణ్మంథాన మహిరాజ గుణము దారమరఁ గూర్చి
యమృతాభిలాష దేవాసురుల్ మథియింప గిరి మున్గఁ గచ్ఛపాకృతి వహించి
నిర్వహించుట గాని సర్వకాశ్యపులలోఁ బంక్తి భేదముఁ జేసి పల్మఱాస
కొల్పి దైత్యులనోరు గొట్టి యాదిత్యుల కమృతాన్న మిడతివా యమరులందుఁ
బక్షపాతివి గావె? యీపాటివాని
నమ్ముదురె యానిశాటు లెన్నింటికి నిన్ను?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నువ్వు దైవపక్షపాతి వని నీ మోహినీ అవతారము నిరూపించు చున్నది. నీ మహాకూర్మా
వతారము అమృతము సంపాదించుటకే కదా!

61. ఉక్కునంబసిఁడికన్ రక్కసుఁ డొకఁడుపల్ దిక్కులోరిచి బొల్లి పక్కిమావు
నెక్కురైతెక్కడం జిక్కెడు? నంచునీ యిక్కువ లరయంగం గిక్కురించి
నక్కితి విలక్రిందఁ జొక్కపుంబందివై; కొక్కరింపుచు నాతండక్కడికిని
మొక్కరింపంగం జొర బొక్కలేకట వాని డొక్కగఱుక్కునఁ జెక్కిపట్టి
నొక్కిపుడ మింతనీటిపై కెక్కఁదీయ
మక్కువ దనర్చనది యేమి రక్కరింపు?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

హిరణ్యాక్షుడనే రాజు నిన్ను వెదకుచూ రాగా పాతాళమున వరాహరూపుడవయి. దాగిన నీవు

వానిని ద్రుంచి, భూమిని సాగరము పైకి తెచ్చుట నీ సాహస కార్యముగా జనులునుతింతురు.

62. అయవారు చదివించినట్లుగాం జదువక మఱికొట్టి తిట్టఁగ వెఱపుఁ గొనక
తనయుఁడెంతో పరధ్యానంబుగా నున్నఁ దండ్రి వల్లని చెప్పఁదగఁడె ధాత్రి?
నీకు గోపం బేమి? నీహరిరూపంబున స్తంభంబులోఁ బుట్టి చటులనేత్ర
దంష్ట్రానఖ ప్రభ దహన కీలలఁ బోలి భగ్గు రనంగఁ బైఁ బడి హిరణ్య
కశిపుఁ దనుమాడి ప్రహ్లాదుఁ గరుణనేలి
తండఱి కసహ్యమయ్యె నిన్నపుడె కనఁగ;
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

తండ్రీ తనయుల వాదులాటలో తలదూర్చి మహాభయంకర నృసింహావతారముతో తండ్రిని చంపుట నీకే చెల్లింది. తండ్రికి తనయుని ప్రశ్నించు హక్కు లేదా! నీ నృసింహావతారము చూచిన మాకు భయమగుచున్నది. స్వామీ.

63. కశ్యపుండదితి నిన్గన్న వారలు గారె పెంచిరే మరుగుజ్జుబిడ్డ వనుచుఁ
గుండిక దండంబు గోఁచితో వచ్చిన కపటవటుండు నిక్కముగ భూమి
సురుడు గాఁడని యాత్మగురుఁడీయు వలదనఁ గరుణించి బలిదాత కామితార్థ
మొసఁగంగ నభివృద్ధి నొంది మే లోర్వక ధర్మంబు నాల్గుపాదములు జరుపు
నట్టిదాతను దిగఁద్రొక్కి యతని సిరులు
దెచ్చి కులగొత్ర భేదికీ నిచ్చకంబొ?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

వామనావతారమున దానమిచ్చిన బలిని పాతాళమునకు అణగదొక్కి అతని సంపదలు ఇంద్రునకు ధారపోసినావు. ఇదేమి న్యాయము స్వామీ అసలు నీకిటువంటి తుంటరి పనులెందుకయా?

64. జపతపోనిష్ఠు దౌ జమదగ్ని కుదయించి కరము దారుణవృత్తిఁ గత్తి కట్టి
కినుక రాజద్రోహమునకు శంకింపక సకల భూపతుల గొంతుకలు గోసి

కార్తవీర్యార్జును కరసమస్త్రం బొందు తఱి గండగొడ్డంట నఱవైచి
వసుధపై రక్తప్రవాహంబు లొనరించి తజ్జలంబులఁ బితృతర్పణములు
సేసి యిల విప్రులకు ధారపోసినట్టి
కీర్తియే కాని బ్రాహ్మణ్యకృత్య బగునె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

పరశురామావతారములో క్షత్రియుల పీచమడిచి రక్తపు టేరులు పారించి పితరులకు తర్పణ మొసగి, భూమిని బ్రాహ్మణులకు దానమిచ్చినావు. ఇది యొక బ్రాహ్మణునకు తగిన పనియేనా.

65. తా వచ్చెద నటంచు ధైర్యలక్ష్మి మహీజ వెంట రా నడవికి వెడలినావు
సుగ్రీవుఁ డున్నచో సొమ్ముఁ దా నిడ సీత యాజాడ నతనిపొం దతికినావు
ముందు జానకి లంక మూర్ఛించి చొచ్చినన్ దెచ్చిన రిపుల సాధించినావు
వైదేహి భవదంకవసతిఁ గూర్చున్నచో భువనసామ్రాజ్యముల్ పొందినావు
గట్టిగా మైథిలిని ఁబెట్టఁబట్ట నట్టి
పౌరుషము లబ్బె నేనాఁటిపూరుషుఁడవొ,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

సాధ్వీమణి సీత నిన్ను వివాహమాడుటవలననే నీ కన్ని అదృష్టములు దక్కినవి. లేకున్న లభింపవే మో ! ఆమె తోడు తోనే అరణ్యములకేగితివి. ఆమె నగల కారణముగానే సుగ్రీవునితో సఖ్యముల భించెను. జానకీ మాత లంకానగరము ప్రవేశించుట చేతనే రాక్షసమూకను సంహరించావు. ఆమె నీ వడిలో కూర్చొని నంతనే చక్రవర్తివైనావు.

66. ధర్మవిఘూత మిద్ధర నీవొనర్చిన మూఁడులోకంబులు మ్రోసెనపుడె
జనకునికూఁతు నిచ్చను బెండ్లి యాడంగ నరనాథకోటులు నవ్వి రపుడె
పుణ్యజనంబులఁ బోర బాధింపంగ సురలద్భుతము నొంది చూచి రపుడె
సంతతాశ్రిత విభీషణు రాజుఁ జేయంగ నల రవీందులు సాక్షి నిలిచిరపుడె
మంచినడవడి నడచినా వెంచి చూడఁ

గీర్తిగల మూర్తివే యిట్టి వార్తలరయ,
చిత్ర చిత్ర ప్రభాల, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు చాల మంచివాడవని నీకు మంచికీర్తి కలదని ఈ క్రింది పనులు తెలియజేస్తున్నాయి. శివధనుస్సు విరవటం జేత ముల్లోకముల వారు ఆనందించారు. సీతా కళ్యాణమప్పడు భూమీశు సంతసించారు.రక్కసుల నేల కూల్చగా దేవతానీకము ఆనందించారు. నిన్నాశ్రయించిన విభీష ణుని లంకేశుని చేయగా సూర్య చంద్రులు సాక్షీ బూతువైనాడు.

67. సన్మని నధ్వరసాఫల్యుఁ గావింప జానకీ పరిణయోత్సవము గలిగె
రవినందనునిఁ గీశరాజ్యాధిపతిఁ జేయ సేతుబంధన కీర్తిఁ జెందగలిగె
బహుదేవతా స్త్రీల బందిగంబులఁబాపఁ జెఱ నున్న వైదేహిఁ జెందఁ గలిగె
నల విభాషణుని లంకాధినాథుని జేయ నెలమి నయోధ్య నీవేలఁ గలిగె
నట్టె నీకుఁ బరోపకారైక ఫలము
లంతియే కాక నీచేతనైనదేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ పరోపకార స్వభావమే నీకు మేలు చేకూర్చినదిగాని నీ గొప్పతనము కాదు. విశ్వామిత్రుని యాగ రక్షణ నీకు సీతను వివాహమాడు లాభము కల్పించింది. సుగ్రీవుని వానరరాజును చేయుట వలన సముద్రము పై వారధి కట్టగల్గావు. రావణుడు బంధించిన స్త్రీలను విడిపించ టము వలన నీ సతిని పొంద గలిగినావు. విభీషణునికి లంకాధిపత్యము ఇచ్చుట వలననే నీవు రాజ్యానికి ప్రభువుకాగలిగావు.

68. ఒక పినతల్లి మే లోర్వలే కనిచిన విపినంబులకుఁ బోవువెట్టి గలఁడె?
తండ్రి మృతుండైనఁ దనరాజ్య మత్తఱి నేల రాకుండినబేల గలఁడె?
యనుజుండు వలదన నాలిమాటలు విని చెడుగిట్టిఁ బోవెడఁగు గలఁడె?
పరదేశమున నుండి బలవద్విరోధంబు బలిపించుకొన్న వెంగలియుఁ గలఁడె?
నీవు సేసినపను లిట్టినేరుపరిచె

జగదుపద్రవ మెట్లు పోఁజఱచినావొ,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ వెంత అవివేకి వయినా లోకమునకు దుర్మార్గులపీడ మాన్పగలిగావు. నీ అవిలేకత్వము ఈ క్రింది కార్యాలవల్ల తెలుస్తోంది. పినతల్లి అసూయచే అడవికి పోయావు. తోడబుట్టిన వాని మాటలు విని రాజ్యము నేలకుండా భార్యమాట విని మాయలేడి వెంటపోయవు దూరదేశాన వుండి బలవంతులయిన రావణాదులతో తగవుపెట్టుకొన్నావు.

69. నినుఁగోరుకన్న తండ్రిని నీనిమిత్తమై చింతించి మృతిఁబొందఁజేసినావు
నిను వనిన్ సేవింప ననుజునాఁకటి కేమి యొసఁగ కీవే పండ్లు మెసఁగినావు
నినుఁగపు ల్గొల్చి తల్చిన కార్య మీడేర్పఁ బిదప వారలఁ జెట్లఁ బెట్టినావు
నినుఁ బాయ కడవికిఁజనుదేర నిల్లాలి నొరుపంచఁ గొన్నినా ళ్లుంచినావు
రాజకళఁ జూచి ని న్నొక రాజ వనిన
మానుషంబేది? యిదియంత మాయగాని,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఆహా! నీవెంత గొప్పవాడవోకదా! నిన్ను పుత్రునిగా కోరినందుకు దశరథుని నీకై అలమటించున చేశావు. నిన్ను సేవించుటక వచ్చిన లక్ష్మణు ఆకలి పట్టించు కోకుండా అతను తెచ్చిన ఫలము లారగించినావు. నీ పనులనిర్వర్తించిన వానరులను చెట్లకు పుట్టలక వదలివేశావు. నీవే దైవ మను భార్యను పరుల ఇంట వుండునట్లు చేశావు.

70. కుల గురుద్వేషి నొజ్జలుగ వెన్కొని కాచి నిష్ఠుర మంత్రముల్ నేర్చినావు
పూర్వదేవతలు కాఁపురమున్న పురియందు వంచించి యగ్గిఁబెట్టించినావు
తాతల తరమునఁ ద్రవ్వించినపయోధి పేరుగాఁగొంత పూడ్చించినావు
మోసమౌటెఱుఁగక మోహించి వచ్చిన యెలనాఁగ ముక్కుఁ గోయించినావు
బళిర! నీవంటి ధార్మికు బ్రస్తుతింపఁ
గొదువ లింకేమి? కైవల్య మెదుటవచ్చు

చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

ఆహా! ఏమి నీ పనులు, సేతలు నిన్ను పొగడితే కైవల్యము మా ముందుకేవస్తుంది సుమా, మీకు గురువైన వశిష్టుని ద్వేషించు విశ్వామిత్రుని గురువుగా చేసుకొన్నావు. లంకానగరాన్ని హనుమ మాయతో తగతలబెట్టించావు. నీ పూర్వీకుడయిన సగరుని కాలమునాటి సముద్రాన్ని కొంతమేర రాళ్లచే పూడ్పించావు కోరివచ్చిన ఇంతి శూర్పణఖ ముక్కు చెవులు కోయించావు.

71. శౌర్య మెక్కించి విశ్వామిత్రుఁ డూరకఁ దొడరింపఁ దాటకఁ దునిమినావు
వైదేహి వాక్యనిర్బంధంబుఁ ద్రోయలే కటిముటి మారీచు నటికినావు
వెనుకంజ వైచిన విడువక పైకి రా నరుడుగా ఖరుతలఁ దరిగినావు
మొఱ్ఱో యనుచు దేవమునులు వా రెన్నాళ్లొ మనుసరింప దశాస్యుఁ దుని
మినావు
కాని రోసంబు గలదె నిక్కముగ నీకు?
మనసు మెత్తనివాఁడ వే మనఁగ వచ్చు;
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు దయాశాలివంటారు.కాని విశ్వామిత్రుని మాటవిని ఆడది అయిన తాటకను సంహరించావు. భార్య మాటవిని మారీచుని త్రుంచావు. రణమందు వెనుకడుగు వేసిన ఖరుని నాశనము చేశావు. పలుమారులు దేవర్షులు వేడగా రావణుని నాశము చేశావు.

72. కొంచెవుఁ బని దాసి నించుక దండింపఁ బగబట్టి యది యెన్నిపాట్లు వెట్టె
బలిమినిఁ బట్టి శూర్పణఖ నాసికఁ గోయక
నది నీకుఁ బిదప నెం తలఁతఁ దెచ్చెఁ
జిన్నతనంబునఁ జెనకిపోఁ దోలిన
మారీచుఁడొనరించె మాయలెన్ని
నిరపరాధిని వాలి నురుశరాహతిఁ గూల్ప
వానియిల్లా లెంత వగచి తిట్టె

స్వామి వై యేమి యెఱుఁగవు స్వల్పకార్య
కారణంబున నెన్నెన్ని కతలు పుట్టె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు బాల్యమున చేసిన దుందుడుకు పనులే నీదుఃఖములకు కారణము. ఆటపాటలలో కాలితో తన్నుట చేతనే మంధర పగబూని కైకేయి ద్వారా నిన్ను అరణ్యమునకు పంపెను. అడవులలో తిర గునపుడు శూర్పణఖ నిన్ను కోరుకొనగా ముక్కుచెవులు కోయించగా ఆమె పగ రావణురూపము న వచ్చెను. విశ్వామిత్ర యాగ రక్షణ సమయమును మారీచుని విడచిపుచ్చుటచే, మాయలేడి రూపున అతను నిన్ను కష్టముల పాల్జేసెను. నీకెటువంటి అన్యాయము చేయని వాలిని చెట్టు చాటునుండి చంపుట వలన అతని భార్య నిన్నెన్ని తిట్టినదో కదా! ఇవన్నియు నీకు దుఃఖహేతువు లైనవి.

73. నీ పేరు వినుటకే యోపక చెవి గంట గట్టుకొన్నాతనిఁ గావ నేమి?
కలన నీతోఁ గత్తిఁ గట్టుక పోరాడు వాని సోదరుని బ్రోవఁగ బనేమి?
బాధింపఁ దగుమహాపాత కుండటు చేరి నీవాఁడ ననగ మన్నింప నేమి?
మాయవేసముల నీ మర్మమారయుచున్న విమత దూతల బట్టి విడువ నేమి?
పతిత శరణాగతావన ప్రకటదీక్ష
లోకముల కబ్బరంబుగ నీకె కలదొ?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

శత్రువుల పట్ల, పాపుల పట్ల నీకున్న కరుణ ఇంతింతనరానిది. ఘంటాకర్ణుని, విభీషణుని, రాకాసు రుని, రావణగూఢచారులను క్షమించి రక్షించినట్లే నన్ను కూడ రక్షింపుము.

74. పఱసిన శస్త్రంబె బహుముఖంబుల దైత్య వామినీ మర్మము ల్వ్రచ్చి వెడల
ముందు దూసిన బాణమునకన్న సరిమించి వెనుకమ్ము దైత్యుల విఱుగఁ బొడుల
నేసినమార్గణం బెదు రెక్కి యితరాస్త్ర మడఁచి క్రవ్యాదుల మగుడఁ జేయ
నిగిడించిన శరంబె నిర్ణరారులఁ ద్రుంచి తొడిఁదొడిఁ దనకుఁ దాదొనకు జేరఁ

దొలఁగి రసురులు కొంత నీ బలిమి దెలిసె
ముష్టినీదెంత నీయస్త్రములదె వింత.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ అస్త్రబలమే రాక్షసులను తరిమినది గాని భుజబలముకాదు. నీ మొదటి అస్త్రము రాక్షసుల రహస్య స్థానాలను ఛేదించినది. తరువాతి బాణము ఓడునట్లు చేసింది. ఆపై బాణము వారు వెనుదిరుగునట్లు చేసింది. ఆ పై బాణము రక్కసుల సంహరించి మరల నీ అమ్ముల పొదిలో చేరింది. ఇదయ్యా స్వామీ నీ అస్త్రబలము.

75. అడవిలోఁ దెరువర్ల నుడుగక తినుచున్న యాఁడుదాని వధించు టర్హమగునె?
చిక్కినవారికిఁ జేతు లెంతయుఁ జాఁచు మొండివాని వధించ ముఖ్యమగునె?
యెక్కడెక్కడనైన నేఱుక తినుకాకి కన్ను బోఁ బొడుచుట ఘనగుణంబె?
కడు వ్రేటుఁ బడి గడ్డి కఱచిన మారీచుఁ దఱిమి బాధించుట నెఱతనంబె?
యెవ్వరేరాజు లొనరించి రెట్టిపనులు?
చేసితివి యింక నేద్దని సేయఁగలవు !
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

అకార్యములు చేయుట నీకే తగినది స్వామీ! తన దారిలో వచ్చిన బాటసారుల తినుటయే తాటక నేరమా. యోజనా యుతమైన తనచేతుల మధ్య చిక్కిన ప్రాణిని చంపుటీక బంధు నినేరమా! దొరకిన దానిని ఏరుక తినుకాకి కన్నుపొడుచుట ఘనకార్యమా! విశ్వామిత్ర యాగ రక్షణ కాలమున చావు తప్పి కన్ను లొట్టబోయిన మారీచుని వెంటబడి హింసించుట న్యాయమా స్వామీ! ఈ కార్యములు నీవు తప్ప ఇతరులెవరు చేయలేరు.

76. రాజకార్యపరుండు తేజోబలాధికుఁ డాంజనేయుఁడు భృత్యుఁడగుటఁజేసి
యమితశౌర్యుఁడు ప్లవంగమకులేశుఁ డినజుఁ డఱలేని స్నేహితుఁ డగుటఁజేసి
విమతమర్మజ్ఞుండు విశ్వాసభరితాత్ముఁ డల విభీషణుఁ డాప్తుఁడగుటఁజేసి
సుమనస్కు లమనస్కు లమృత వాక్యంబులఁ బొసఁగ నాశీర్వదించుటను జేసి

లంక సాధించితివి గాని లావుచేత
నిర్జరారుల గెలువంగ నీతరంబె?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు లంకను గెలుపొందుటకు మిక్కిలి బలశాలి అయిన హనుమ, అపరిమిత ధైర్యసౌర్యాలుకల సుగ్రీవుడు, ఇంటి గుట్టును తెలుపు విభీషణుడు నీ చెంతనుండుటయే. లేకున్న నీవు ఓటమి పాలయ్యెడి వాడివే. దేవతల మునుల ఆశీః బలము కూడ నీకు కలదు సుమా!

77. నడువఁజాలదని జానకి నెత్తుకొని ముందు నడచు విరాధుని నఱకుటేమి?
చనువున వైదేహిచను బిడ్డవలె నోటఁ బట్టినయైంద్రి కన్నొట్టు టేమి?
సీత సంతోషింపఁ జిత్ర వేషముఁదాల్చి తిరుగు మారీచుని నఱకుటేమి?
తల్లినివలెఁదెచ్చి ధరణీజను నశోక వని నిల్ప రావణుఁదునుము టేమి?
కోపమటులేమి? వారు మహాపరాధు
లైన ముక్తిప్రాసాదార్హులగుట యేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీ కింత కోపము ఎందుకయా! సీతాదేవి నడువలేదని ఎత్తుకుని నడచిన విరాధుని సంహరించినావు. బిడ్డ వలె సీతాదేవి వక్షమును పట్టుకొన్న మాలకాకిని బాణముతో కొట్టినావు. తల్లిని సంతోషబెట్టదలచి మాయలేడి యైన మారీచుని పీచమడచినావు. తల్లియని అశోక వనిని భద్రపరచిన రావణుని పై దండెత్తిమరీ సంహరించినావు. వారు నిజముగా దోషులైన వారికి మోక్షమెందుకిచ్చినావు. కారణమేమిటి?

78. పరరాజ్యకాంక్ష లోఁబట్టకుండెద, వైన సుగ్రీవునగరంబుఁ జూడరాదె?
పరధనంబున కాస పడకయుండెద, వైన నాలుక నొకఱాయి యంటరాదె?
పరయోషపై నిచ్చఁ బాయకుండెద, వైన నల శూర్పణఖముక్కు నిలుపరాదె?
పరదానవులఁ ద్రుంపఁ బంతగించెద; వైన మూల దైత్యులఁ దోలి పుచ్చరాదె?
చేసిన ప్రతిజ్ఞలో నొండు వీనమైనఁ దప్పవోకుండనడచిన ధార్మికుఁడవో

చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

చేసిన శపథాలను చెల్లించిన ధర్మవర్తనుడివే కాని నీకు పరరాజ్యాపేక్ష, పరధనాకాంక్ష, పరస్త్రీ వాంఛ, కీర్తి కాంక్ష కూడ లేదు స్వామీ!

79. నిర్ణయాత్ములె కాని నిత్యాగ్నిహోత్రాది కర్మనైష్ఠికులైన ఘనులు గారె?
శుచి శూన్యులే కాని శ్రుత్యాదిపాఠక ప్రకట వేదార్థ బోధకులు గారె?
సత్యహీనులె కాని చంద్రశేఖర పాద పద్మపూజానందపరులు గారె?
మాయికులే కాని మంత్రప్రయోగగోప సంహరణక్రియా చణులు గారె?
కులము బ్రహ్మణ్యమగు దైత్యకులము నెట్లు
గూల్చితివి బ్రహ్మహత్యకుఁ గొంక కహహ !
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

రాక్షసులు కఠినాత్ములే అయినప్పటికిని తత్యాగ్ని హోత్రులు. వేదాధ్యయన పరులయ్యును అపవిత్రులు శంకర భక్తి పరాయణులు. మంత్రాలయందు బహు నేర్పరులు. అటువంటి వారిని సంహరించుటకు నీకు చేతులు ఎలా వచ్చినవి?

80. ఒక్కవేటునఁ గూలునో వాలి బలశాలి చెట్టుమా టొగ్గి వేసితివి గాని
మొనసి నీల్గునెపంక్తిముఖుఁడు తన్నాభికా మృతకుంభ మగలఁ గొట్టితివి గాని
కుంభకర్ణుఁడు రణక్షోణిలోఁ దీఱునే తీఱని నిద్ర యెదిర్చెఁ గాని
చిక్కునే యింద్రజిత్తుక్కున సోదరుండశనిద్రలు మాని యడఁచెఁ గాని
యింద ఱాయంబు లెఱుఁగుదు వందువలన
మడిసి రసురులు నీచేత మడియువారె?,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీవు చంపిన వీరులందరూ వారి మరణ రహస్యము నీ వెరుగుట వలననే చచ్చిరి కాని నీ శూర

త్వము వలనకాదు. చెట్టుచాటునుండి వాలిని, నాభిస్థానములో కొట్టుట వలన రావణుని, చంపితి వేకాని నీ వీరత్వము వలన నా ఇంద్రజిత్తును చంపుటకు 14 ఏళ్లు ఉపవాస మొనర్చిన లక్షణు డుకావలసి వచ్చెను కదా.

81. మొసలి బెట్టినకస్తి మొఱ్ఱఁబెట్టినహస్తి రక్కరించితి నన్న రమ్య మేమి?
తులువ పల్కురిలోన వలువ విప్పఁగఁ జాన సిగ్గుఁ గాచితి నన్నపగ్గె యేమి?
బలువు శాపము చేత బండపాటిననాతి అంకుఁ బాపితి నన్న బింక మేమి?
పెద్ద మోఁదిన భీతి బెగడివచ్చిన కోఁతి కండఁ జేసితి నన్నయందయేమి?
భవనభయంబున నిన్నెంత ప్రస్తుతింపఁ
గరుణఁ జేపట్టలేని నీ ఘనత యేమి?,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

సంసార లోకము నుంచి విముక్తిని ప్రసాదించని నీవు మకరము బారి నుండి ఏనుగును రక్షిం చిన ఏమి ? ద్రౌపదీ మాన సంరక్షణ కావించిన ఏమి ? రాతిని నాతిగ చేసిన నేమి ? సుగ్రీవు ని రక్షించిన నేమి ? మాకు కావలసిన దియ్యక ఏమో ఇచ్చెదనన్న డంబములు మాకేటికి?

82. నీచు వాసన చేత నీటిలో నుండుట యెక్కువప్పలను ఊయెత్తుకొనుట
కడుపాఁకటికిఁ దుంగకాయలు మెక్కుట యని నోరు దెఱచి పెల్లరుచుచుంట
సిరి గల్గి బిచ్చపుఁజిప్పఁ జేపట్టుట చేకత్తి పరరాజు చేతి కిడుట
పట్టణ ప్రజకుఁ జెప్పక పారిపోవుట కలుద్రావి నిను నీవె తెలియకుంట
మ్రానువైయుంట గుఱ్ఱపు మనిసివంట
పుడమి నాడిక సేయక విడువనిన్ను
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీచు వాసనతో మత్స్యావతారాన తిరిగినా, కొండను వీపున భరించు కూర్మమువైనా, వరాహమై తుంగ కాయలను తినుచున్నా, వామనుడవై బలిని దేహి యన్నా, పరుశురాముడవై నీ విల్లు రామునకిచ్చినా, రాముడవై అరణ్యముల తిరిగి నా, బలరాముడవై సురాపాన చిత్తుడవైనా, బుద్ధు డిగా జడత్వము పొందినా, కల్కిగా అశ్వము నదిరోహించి నా నేను నిన్ను విడువను. నీవునన్ను

కాచియే తీరవలెను.

83. ఖరునాజిలోఁ జొచ్చి శరముచ్చిపోనేయ వెనుకకు లంఘించి వెఱచె ననిరి
యని బాఱునో కోఁతి యని మ్రానిమాటున నేయ వాలినిఁ బొంచి యేసె ననిరి
గరుడధ్వజుండన్న గుఱుతుఁ దెల్పుటకున్న బలభీతి శస్త్రాహిబద్ధుఁడనిరి
బలినిఁజంపఁగ రానివరమున యాచింప వృత్తినాతని భిక్షమెత్తెననిరి
యశ మదెంతొ ప్రయాసలబ్ధంబె కాని
యెంతలో వచ్చుపనకీర్తి యెఱుఁగ వేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

అపకీర్తి తెచ్చుకోవటమునకు క్షణమైనా పట్టదుకదా! యుద్ధమందు ఖరుని సంహరించుటకు వెనుకడుగు వేసితివని, వాలిని చెట్టు చాటునుండి సంహరించితివని, గరుడ ధ్వజత్వం ప్రకటించడానికి నాగాస్త్రానికి కట్టు బడినట్లు నటిస్తే, నీవుని జంగా కట్టుబడ్డావని, బలి చక్రవర్తిని యాచించావని ప్రజలు నిన్ను తిడుతుంటే వినలేకున్నామయా! చూడు అపకీర్తి ఎంతసులభమో.

84. ఘోర కబంధు దీర్ఘరుదోర్దండముల్ దఱిగి వచ్చినమాట తథ్యమేని
పంక్తి కంఠాత్మజఫణి రాజబంధమో చనుఁడవై వచ్చుట సత్యమేని
మైరావణాభేద్య కారాగృహముఁ గూల్చి బ్రదికి వచ్చినపల్కు భద్రమేని
మారీచుదుస్తర మాయాభ్రమతఁ బాసి విజయమొందిన సుద్ది నిజమయేని
కలిత రాజోపచార భోగములఁ గీర్తి
శాలివై యిందు మెఱయుట సాక్షి జగతి,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

రాజోపచారాలు, రాజభోగాలు పునదుద్ధరించుకొని ఈ శ్రీకాకుళ క్షేత్రమందు ఒప్పితే నీ కథలకు సాక్షీభూత మవుతుంది లేదా అవి దబ్బర. కుంభరాక్షసునిఖండించినావు. మైరావణుని బందిఖాన నుండి తప్పించుకొన్నావు. మారీచుని మాయ ఛేదించావు ఈ కథలన్నీ యధార్థములని మేము నమ్మాలంటే ఈ శ్రీకాకుళము పూర్వవైభవము నందాలి.

85. నీ శాంతి యంభోధినిర్ఝరాంబువులు బా ణముఖంబునకుఁ దెచ్చునాఁడె తెలిసె
నీ కోప మరి రావణైకానుజన్ము నా నగరి రాజుఁగఁ జేయునాఁడె తెలిసె
నీ కీర్తి కపటదుర్నీతుఁడౌ ధ్వాంక్షదా నవుతప్పుఁ గాచినాఁడె తెలిసె
నీ యభిజ్ఞత యవినిందిత నీ తన్వి నగ్నినిఁజొరుమన్నయపుడె తెలిసె
నెంచరాని గుణాఢ్యుఁడ వీవెయనుచుఁ
దెలిసి మ్రొక్కెద నితరమే దిక్కులేక,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ యొక్క గుణాలు పొగుడుటకు తగినవి కావని తెలిసి కూడా మరో దిక్కు లేక నీకే దండం పెడుతున్నాను. నీ బాణముచే సముద్రమింకునట్లు చేసినపుడే నీ శాంతము తెలిసినది. విభీష ణుని లంకేశుని చేసినపుడే నీ ఆగ్రహము తెలిసినది. కాకాసురుని మోసము క్షమించినపుడే నీ ఖ్యాతితెలిసినది. తప్పులేని ఇల్లాలిని అగ్ని పరీక్ష కోరినపుడే నీ విజ్ఞత తెలిసినది.

86. జనకువాక్యమున రాజ్యవిసర్జనమె కాని యడరు శౌర్య మొకింత విడిచినావె?
దీక్ష నాబరణము ల్దివియు మాత్రమె కాని వర ధనుర్బాణము ల్వదలినావె?
వ్రత మని కాంచనాంబరముఁ గట్టవు గాని బిగువు వజ్రాంగి మై విడిచినావె?
ప్రతినఁ బదార్థమే మితర మొల్లవు గాని యభిమానధనముపై నలిగినావె?
నిఖిలరక్షోవిదారణ నిర్ణయైక
వేషధారివి నీ ముని వృత్తియేమి?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ తండ్రి యానతి ప్రకారం అడవి కేగి నా నీ పౌరుషము విడువ లేదు. నియమాను సారం నగలు వలిచినా ధనుర్బాణాలు వదలలేదు కనక చేలములు కట్టలేదు. కాని వజ్రకవచమును విడలేదే. ఆత్మాభిమానము గౌరవము విడచి బెట్టుక రక్కస సంహరణార్థము ముని వేషం వేసినా నీ ప్రవృత్తి విడలేదు.

87. వెలిపింపఁగలవా చేవిలు నీ కొసంగి తా విగతరోషుండైన విప్రవరునిఁ

గట్టింపఁ గలవొ సాగరముపై సేతువు మలలఁ గోఁతులమూఁక లలరఁ బట్టి
ఘనత నీఁ గలవొ యన్నను గొట్టా తమ్మున కారిజ్య మాచంద్ర తారకముగ
వేంచేయఁ గలవొ విన్వీథిఁ దేరగ నున్న పుష్పకం బెక్కి నీపురికి మరల
జగతి నిటు సంతతోత్సాహచరణమునకు
యుక్తిసేయుదు వోహో నీ శక్తి దెలిసె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

యుక్తి, ఉపాయములు లేకున్నా పరుశురాముడు తనవైష్ణవ ధనువు నీకిడినాడు సుగ్రీవుడు తోడినాడు. విభీషణుడు పుష్పక మర్పించినాడు కనుకనే నీవు గొప్పవాడవైనావు.

88. ని న్నెదుర్కొన రాని నెపమునఁ గోపించి కోపిత హితు నూతుఁ గొట్టవలెనె?
సంబంధినోటఁ గొంచెపుమాట రా వాని కరిపురం బలుకఁ బెకల్పవలెనె?
నిను జూచి వేడ్క నొందిన గర్వముగ నెంచి నిండి పాఱెడు నేఱు నిలుపవలెనె?
చెలికానివలె నొద్దఁ జేరి యెత్తుకొనంగఁ గినుకఁ బ్రలంబునిఁ దునుమవలెనె?
ఎంతరోసంబు గలవాఁడ వేమి నీవు
తెలివి కాడవె బలరామ! తెలిసె నిందు,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ వెంత రోషగాడివో సూతమునిని, దుర్యోధనుని, యమునను, ప్రలంబాసురుని శిక్షించినం తనేమాకు తెలిసినది.

89. పరపురుషాకృతి గుఱుతుగాఁజూడక త్రిపుర పతివ్రతా తిలకములను
విపటయుక్తి భ్రమించి విఫలభ్రమతఁ జేసి తత్సతీపతుల దుర్దాంతబలుల
హతము సేయించితివల మహానటునిచే రథరథాంగాశ్వ సారథి శరాది
గుణనిషంగాస్త్రముల్ కోరినట్లుండునే సమకూర్చి యసురుల సంహరించి
సాహసుఁడ వైతి నిన్నుంచి శంకరుండు

త్రిపుర సంహరుఁడను నాఖ్యఁదెచ్చుకొయె
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

త్రిపురాసుర భార్యల చెనకబూని, ప్రయత్నము ఫలింపక, అవసరమైన ఆయుధముల, సాధనముల సిద్ధముచేసి శంకరునికి త్రిపురాసుర సంహారి అనుఖ్యాతి నొసగినావు కారణము నీవైనా, కార్యము శంకరుని కొసగినావు.

90. సకలవర్ణంబులు సంకరంబు జేసి యఖిల ధర్మములు శూన్యములు సేసి
భూతలంబును బాపభూయిష్ఠముగఁ సేసి పరగఁబ్రపంచంబు భ్రష్టు సేసి
కలి విజృంభించిన కడపటనా నీవు తురగవాహనుఁడ వై దోర్విరాజి
ఖడ్గచంచద్ధారఁ గలుషాత్ముల వధించి శిష్టసంరక్షణ సేయు టెల్ల
ననిశము చరాచరాది జీవావనైక
జాగరూకుండవా నీవు? జాగు దెలిసె,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

కలి విజృంభించిన వేళగాని దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేయలేవా? అహర్నిశలు జీవకోటిని కాపాడుట యన్నది బట్టి డంబవేనా ?

91. భువనమోహన కృష్ణమూర్తివి నీ వేని ఆలీల లిచ్చట నాడవలదె?
బలసముజ్జ్వల కామపాలుఁడ నీ వేని దీపించి యాబల్మిఁ జూపవలదె?
వీర నృసింహావతారుఁడ నీ వేనిఁ దత్తేజ మిం తైనఁ దాల్పవలదె
సత్యవిక్రమ రామచంద్రుఁడ నీ వేని యాపౌరుష మొకింత చూపవలదె?
యెంచ దేవర దైవమా యీవె కాని చూపఱకు నీదుమహిమను జూపవలదె?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నిజంగా నీవు మహిమగలదేవుడివే యైతే నీ మహిమ భక్తులకు, ప్రజలకు ఈ క్షేత్రమందు

చూపించు. శ్రీకృష్ణ, బలరామ, నృసింహులు నీ అవతారములే అయితే ఆ మహిమలు చూపుదేవ దేవా!

92. ఆలగాఁపరివాఁడ వనక నిన్నఖిలవే దాంత మార్గవిహారీ వందునేమి?
హలముఁ బట్టినవాఁడ వనకనిన్ బహువిధా జాండ నిర్వాహుడ వందునేమి?
యల్లసారథివాఁడ వనక నిన్ను సమస్త శాస్త్ర ప్రపూర్ణుఁడ వందునేమి?
యడవిఁ ద్రిమ్మరువాఁడ వలనక నిన్ సకలలో కాపన్నివారుఁడ వందునేమి?
పుడమి నీడగు కొంచెపు నడత లెంచ
కభినుతింతునె లోకైక విభుఁడ వనుచు,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నేను సామాన్య మానవుడనై నీ అల్పకార్యాలు నిందించెదనే కాని నీ గొప్పతనముస్తుతించను.

93. మామ యింటికిఁ బోవమంచి తీర్థము పుట్ట దతండంత కారువాఁ డతడెసుమ్ము
పునుక కంచము తోలుపుట్టంబు గల మిత్రుఁ డెందు నన్నముఁబెట్టు నేమి గప్ప?
మాటమాత్రం బైనమగువ నోరాఁపదు కొడుకుపెట్టునె తలకొట్లమారి
యన్నది మేషాండమున్న దిచ్చేదొక్క తొట్టిగొడ్డది నీకుఁ దోలునేమి?
ఎవ్వరింటికి బోయిన నేమి ఫలము
ఉన్నచో నుండి సిరుల బెంపొందుమయ్య?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

బంధువులని చూడబోతే కూడా నీ మామ సముద్రుడు, స్నేహితుడు ముక్కంటి, కొడుకు మన్మ థుడు, అన్న అయిన ఇంద్రుడు నిన్ను లెక్కజేయరు. నీవు నీ క్షేత్రమందే వుండు స్వామీ.

94. దుర్జనభంజనోద్యుక్త సుదర్శనధారివే నీవు యథార్థముగను
శాత్రవభయదనిస్వనపాంచజన్మభూ షితకరాంబుజుఁబవే సిద్ధముగను

మత్తారిభేదనాయత్తకౌమోదకి నిజకరభరితమే నిశ్చయముగ
ఘోర విద్విడక్తధారార్ధనందక సంధానపాణివే సత్యముగను
నన్ను తామోఘబాణైక శార్ఙ చక్ర
శయుఁడవే నమ్మ వచ్చునే స్వామి నిన్ను?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ శక్తి సంపన్నములైన ఆయుధముల నీ ఆలయము బాగు కొరకు వినియోగించుకో లేకున్నావా!

95. ఇల్లు రత్నాకరం బెన్నాళ్లకును జాలు జీవనం బొరుల యాచింపవలెనె?
యింట మహాలక్ష్మి యెప్పుడుఁ దాండవం బొనరించు నొకఁడు నీకొసఁగవలెనె?
స్థిరత లోలోన నిక్షేపించు ధనము నెంచఁగరాని దొకరిఁజేఁ జాపవలెనె?
పంటపైరుల కాఁపు కంటఁగాయుచునుండు కోరికఁబెఱసొమ్ము గొనఁగవలెనె?
ధాత్రి నెవ్వరి రక్షింపఁ దలఁచినావొ
కోరువాలరచేఁ బూజఁగొందు వింతె
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ కొకరిని అర్థించే అవసరము లేదుకదా నీ నివాసము, నీభార్య అందరూ సంపదలకు నిల యమే కదా! నీ భక్తులకు యాచన అవసరము కాని నీకు కాదుకదా.

96. అబ్దికన్యావివాహమహోత్సవము నాఁడు చూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
జానకీకళ్యాణ సంభ్రమం బానాఁడు చూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
భోజసుతోద్వాహ భూరివైభవ మందుఁ చూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
రేవతీ పరిణయ శ్రీ విలాసం బప్డు చూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
ననుచునిట రాజ్యరమఁ బెండ్లియాడ నిన్నుఁ
బ్రజలు సేవించి సంతోషభరితులైరి,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,

హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీ పూర్వపు వివాహములు మేము చూడలేకపోయినా ఈ క్షేత్రములో రాజ్యలక్ష్మిని పెండ్లాడ చూచి తరించినా ము తండ్రీ!

97. అఖిలలోక స్థాపనాచార్యమణి వయ్యు నిజభక్త గురునిచే నిలుపుకొన్న
గర్భస్థితానేక కమలజాండుడ వయ్యు నొండుకొవెలను జెల్వొందుచున్న
బహుచరాచర భూతపరిపాలకుడ వయ్యు భక్తార్పితార్థము ల్వట్టుచున్న
హరచతుర్ముఖ దేవతా గోచరుడవయ్యు నెప్పడు దర్శనం బిచ్చుచున్న
నిన్ను సేవింపనెవ్వరో! పెన్నిధాన
మెదుట నుండంగ గనుమూసి యేగువారె?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

స్వామీ! నీ మాయావిలసనము నేమని చెప్పను. జగత్కారకుడవయ్యును నీ భక్తుని గురువుగా పూజిస్తావు. బ్రహ్మాండములు నీ ఉదరములో దాచుకొని చిన్న ఆలయము లో ఒదిగి వుంటావు. పాలకుడివైనా భక్తితో ఇచ్చే ఫలం, పుష్పం, పత్రం, తోయం దేనినై నా స్వీకరిస్తావు. నీ నిజభక్తులకు నిత్యము నీ దర్శన మవుతుంది. అందలి ఎదుటనున్న నిధివి. కాని నిన్ను కానగ లేక మేము తడుము కుంటున్నాము.

98. కైలాస మేరు సంకాశ నాగాశన స్కంధంబుపై రథోత్సవము గల్గఁ
జందనమందార సంతానకల్పక వనముల మృగయోత్సవమ్ము గల్గ
రంగత్పయః పయోరాశి వీచికలపై వర్ణింప డోలోత్సవంబు గల్గ
బహుఫణారత్న శుంభద్భుజంగమ భోగ వసతిఁ బర్యంకోత్సవంబు, గల్గఁ
బరకృతోత్సవ మిచ్చట బ్రాతె నీకు
భక్తజనులకు నేత్రోత్సవంబె కాని.
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీకుండే భోగభాగ్యములు సామాన్యములా! అయినా మేము భూలోకములో చేసే ఉత్సవాలు మేమానందించుటకే కల్పించావా స్వామీ!

99. కోరిక లీను వైకుంఠంబులోని లో నగరిలో నామూల నవ్యదివ్య
సౌధంబుదాపలి సరసమందారవ నాంతరామృత సరఃప్రాంతచంద్ర
కాంతోపలోత్పల కల్పితపర్యంక సకల సౌభాగ్య లక్షణనివాస
లక్ష్మీ మనోజ్ఞ విలాసవశీకృత సంభోగ సామ్రాజ్యసంతతాభి
రామమూర్తికి వాంఛేతర ప్రపంచ
మేమి గావరె లీలార్థ మింతెకాని,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

నీకు వినోదం కొరకా ఈ కోరికలు కామితములు తీర్చే కల్పవల్లియైన నీకు అలవైకుంఠములో.... అలరారే నీకు ఇవన్నీ ఎందుకు.

100. గుఱుతుగ సద్భక్తకోటికీ నాటికి విడరాని బహుఋణస్థుఁడవు నీవు
సేవకు లెన్నెన్ని త్రోవలఁజనుచున్న వదలక యనుసరించెదవు నీవు
నిజదాసు లాత్మేచ్ఛ నిలిపి రెచ్చో నిన్నుఁ దొలఁగ కచ్చోటనే నిలిచె దీవు
శ్రితు లంబలియు నైనఁజేఁ జూపనది యెంతొ
యమృతభోగంబుగా నలరె దీవు
జగములన్నియు నీకు వశ్యములటంటి
వీవు నిజదాసవశ్యుఁడ వెంత ఘనత?
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్రదేవ !

సర్వలోకాలు నీకు లోబడి వుంటే నీవు భక్తులకు లోబడి వున్నావు. భక్తులకు నీవు కొంగు బంగారము. తోడునీడ వారు ప్రతిష్ఠించిన చోటు విడిచి రానే రావు. వారిచ్చేగంజి కూడ నీకు అమృతమే. నీ గొప్పతనము పొగడగ శక్యమా!

****